నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 19-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 247 రూ॥ 6.00







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

# సనాతన ధర్మానికి ప్రతీక

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# మహా కుంభమేళా..!

- ఐదు రకాల కుంభమేళాలు
- గురు, సూర్యచంద్రుల స్థానాలను బట్టి
- మహా కుంభమేళాలో పుణ్య తిథులు
- 40 కోట్లకు పైగా భక్తులు వస్తారని అంచనా
- అప్రతిష్ట పాలు చేసేందుకు కుయుక్తులు
- పాకిస్తాన్ ఏడుపు





**హైదరాబాద్,నేటిధాత్రి:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనం కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోంది. పురాతన కాలంనుంచి అవిచ్ఛినంగా కొనసాగుతూ వస్తున్న భారతీయ సనాతనధర్మ సం స్కృతికి ప్రతీక. అత్యంత చైతన్యశీలమైన మేళా మనదేశంలో జరిగే ఆధ్యాత్మిక సమ్మేళనాలు లేదా కార్యక్రమాలన్నింటికీ తలమానికం. శ్రీమద్భాగవతం, మహాభారతం, విష్ణుపురాల్లో ఈ కుంభమేళా గురించిన ప్రస్తావన వుంది. కుంభమేళా ఏవిధంగా ప్రారంభమైందనేదానిపై రెండు కథనాలు ప్రచారంలో వున్నాయి. మొదటిది దేవదానవులు అమృతంకోసంసముద్రాన్ని మధించినప్పుడు అమృతం పుట్టింది. దీనికోసం దేవాసురులు పోటీపడితే ఇంద్ర కుమారుడు జయంతుడు అమృతభాండాన్ని తీసుకొని అక్కడినుంచి వెళ్లిపోతాడు. దీన్నిగమనించిన రాక్షసులు అతడి వెంటపడితే పారిపోతూ ప్రయాగ, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినిల్లో అలసట తీర్చుకునేందుకు విశ్రాంతి తీసుకున్నాడు. దేవతల కాలమానం ప్రకారం ఇది 12రోజుల పాటు జరిగింది. ఇది మానవుల కాలమానం ప్రకారం 12ఏళ్లకు సమానం. ఈ అమృతభాండం ఆయా ప్రాంతాలను స్పృజించడం వల్ల ఈ ప్రాంతాలు పవి త్రతను పొందాయి. ఇక మరో కథనం ప్రకారం సాగర మధనంలో పుట్టిన అమృత భాండాన్ని తీసుకొని దేవతలు వెళుతుండగా అందులోని అమృత బిందువులు ప్రయాగ్ రాజ్,హరిద్వార్, నాసిక్, ఉజ్జయినిల్లో పడ్డాయి. ఈ ప్రదేశాల్లోనే కుంభమేళాలు జరుగుతాయి.



## ఐదురకాల కుంభమేళాలు

ఇక కుంబమేళా మొత్తం ఐదు రకాలు. మహాకుంభమేళా, పూర్ణకుంభమేళా, అర్ధకుంభమేళా, కుంభమేళా, మాఘ్ కుంభమేళా. వీటిల్లో మహాకుంభమేళా ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) లో మాత్రమే జరుగుతుంది. ప్రతి 144 సంవత్సరాలకు లేదా 12 కుంభమేళాల త ర్వాత దీన్ని నిర్వహిస్తారు. ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్‌లో జరిగేది మహాకుంభమేళా. మళ్లీ మనం ఇటువంటి కుంభమేళాను మన జీవితకాలంలో చూడలేం. పూర్ణకుంభమేళా ప్రతి 12ఏళ్లకు ఒకసారి అలహాబాద్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినిల్లో జరుగుతుంది. అర్ధకుంభమేళా ఆరేళ్లకోసారి హరిద్వార్, అలహాబాద్‌ల్లో నిర్వహిస్తారు. కుంభమేళా ఉజ్జయిని, అలహాబాద్, నాసిక్, హరిద్వార్‌లలో జరుగుతుంది. మాఘ్ కుంభమేళా ఏడాదికొకసారి జనవరి-ఫిబ్రవరి మాసాల్లో 45రోజుల పాటు ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో మాత్రమే ని ర్వహిస్తారు. దీన్నే మినీ కుంభ్ అని కూడా పిలుస్తారు.







## గురు, సూర్యచంద్రుల స్థానాలను బట్టి...

విశేషమేంటంటే బృహస్పతి (గురు), సూర్యచంద్రుల స్థానాలను బట్టి కుంభమేళాను నిర్ణ యిస్తారు. ఉదాహరణకు బృహస్పతి కుంభరాశిలోకి, సూర్యుడు మేషరాశి లేదా సూర్యచం ద్రులు కర్కాటకరాశిలోకి ప్రవేశించినప్పుడు మాఘ్‌కుంభ్‌మేళాను నిర్వహిస్తారు. అంటే ఈ కుంభమేళా మాఘమాసంలో వస్తుంది. బృహస్పతి వృషభరాశిలో, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించినప్పుడు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహిస్తారు. బృహస్పతి, సూర్యుడు సింహ రాశిలోకి ప్రవేశించినప్పుడు నాసిక్‌లో గోదావరి వద్ద, బృహస్పతి సిం హరాశిలోకి, సూర్యుడు మేషరాశిలోకి లేదా సూర్యచంద్రులు తులారాశిలోకి ప్రవేశించినప్పుడు ఉజ్జయినిలో క్షిప్రానది వద్ద కుంభమేళా జరుగుతుంది. సూర్యుడు మేషరాశిలో, బృహస్పతి కుంభరాశలో వున్నప్పుడు హరిద్వార్‌లో గంగవద్ద కుంభమేళా జరుగుతుంది.

## ఈ మహా కుంభమేళాలో పుణ్యతిథులు

జనవరి 13వ తేదీ పూర్ణిమ నాటినుంచి ఫిబ్రబరి 26 మహాశివరాత్రి వరకు ప్రస్తుత పూ ర్ణ కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్నది. ఈ మధ్యకాలంలో కొన్ని పుణ్యతిథులను పెద్దలు నిర్ణయించారు. జనవరి 13 పుష్యపూర్ణిమ, 14న మకరసంక్రాంతి (తొలి పుణ్య స్నానం), జనవరి 29న మౌని అమావాశ్య (రెండో పుణ్యస్నానం), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడవ పుణ్యస్నానం), ఫిబ్రవరి 4న అచల సప్తమి, 12న మాఘ పౌర్ణమి, 26న మహాశివరాత్రి (చివరి పుణ్యస్నానం)లను స్నానాలకు పవిత్ర తిథులుగా వేదవిదులుపేర్కొన్నారు. ఇక ఫిబ్రవరి 26 అమావాశ్యను మౌని అమవాశ్యగా పిలుస్తున్నారు. ఈరో జు చేసే స్నానం అన్నిస్నానాల్లోకి అతి పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈరోజున పూర్వీకు లను స్మరించుకుంటూ స్నానమాచరించి, దానధర్మాలు చేస్తే ప్రతికూలతలు తొలగిపోయి అంతా మంచే జరుగుతుందని విశ్వాసం.







## 40కోట్లకు పైగా వస్తారని అంచనా

ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా ప్రాంతాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాగా ప్రకటించింది. ఆవిధంగా ఉత్తరప్రదేశ్‌లో ఇది 76వ జిల్లాగా ఆవిర్భవించింది. ఈసారి కుంభమేళా కు వచ్చే భక్తుల సంఖ్య 40కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే తొలి రెండు రోజుల్లోనే మూడున్నర కోట్లమంది త్రివేణీ సంగమంలో సాన్నాలు అచరించారు. గతంలో అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంలో 20కోట్లమంది కుంభమేళాకు హాజరైన నేపథ్యంలో ఈ అంచనా వేస్తున్నారు. ఈ మేళా నిర్వహ ణకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.7500 కోట్లు ఖర్చుచేస్తుండగా, కేంద్రం రూ.2100 కోట్లు సహాయంగా రెండువిడతలుగా అందజేస్తోంది. మొత్తం కుంభమేళాలో మౌని అమావాశ్యకే అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. 1882లో మనదేశ జనాభా 22.5కోట్లు కాగా, అదే ఏడాది కుంభమేళా సంద ర్భంగా మౌని అమావాశ్యనాడు 8లక్షల మంది పవిత్ర స్నానాలు చేశారు. 1894లో పదిలక్షలు, 1906లో 25లక్షలు, 1918లో 30లక్షలమంది భక్తులు కుంభమేళా స్నానాలు ఆచరించారు. 1942 కుంభమేళాకు అప్పటి గవర్నర్ జనరల్ లిన్‌లిత్‌గో మదన్‌మోహన్ మాలవ్యాతో కలిసి హాజరై ఇంతటి జనసందోహాన్ని చూసి ఆశ్చర్యపోయారట!

## అప్రతిష్ట పాలు చేసేందుకు కుయుక్తులు

నిజం చెప్పాలంటే ఇది కేవలం ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాదు, పెద్ద ఎత్తున వ్యాపార లావాదేవీలు జరిగే సమయం కూడా. ఒక అంచనా ప్రకారం కుంభమేళాలో రెండున్నర నుంచి మూడున్నర లక్షల కోట్ల మేర వాణిజ్య లావాదేవీలు జరుగుతాయి. మరి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది రూ.7500 కోట్లు కాగా ప్రభుత్వ ఖజానాకు చేరేది ఏకంగా రూ. 30వేల కోట్లు! కుంభమేళా లక్షన్నరమందికి ఉపాధి కల్పిస్తోంది. ఉదాహరణకు ఒక చాయ్ అమ్ముకునే వ్యక్తిని పరిశీలిస్తే అతని రోజువారీ ఆదాయం రూ.8వేలుగా తేలింది. ఇటువంటి పదివేలమంది చాయ్‌వాలాలు కుంభమేళాలో చాయ్‌ల అమ్మకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. టీ అమ్మకాల ద్వారా కుంభమేళాలో వచ్చే ఆదాయం రూ.360కోట్లు!! అంటే మిగిలిన వ్యాపారాలు ఏవిధంగా వుంటాయో అర్థం చేసుకోవచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థలోకి ఏవిధమైన ప్రమేయం లేకుండా నిధుల ప్రవాహం ఇంతపెద్దమొత్తంలో జరగడం చాలా విశేషం! దీన్ని సహించలేని కొందరు దుర్మార్గులు తప్పుడు వార్తలు ప్రసారం చేసి కుంభమేళా ప్రాభవాన్ని దెబ్బతీయాలని చూడటం కూడా సహజమే! ఎందుకంటే కుంభ మేళాలో తొక్కిసలాట జరిగిందని 11మంది మరణించారంటూ యు.పి.కి చెందిన లల్లూ యాదవ్ సంజీవ్ అనే ఒక యూట్యూబర్ తప్పుడు కథనాన్ని ప్రసారం చేసాడు. దీన్ని మెయిన్ స్ట్రీమ్ ఛానల్స్ ప్రసారం చేయాలని చూసినా విజయవంతం కాలేదు. విచిత్రమేమం టే అన్ని కోట్లమంది స్నానాలు చేసినా ప్రశాంతంగా కుంభమేళా సాగుతోంది తప్ప అక్క డ ఎటువంటి తొక్కిసలాట జరగలేదు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్లు ఇచ్చే సమయంలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించారు. కొన్ని ఛానళ్ల వారు అక్కడ సాధన చేసుకుంటున్న సాధువులను ఇంటర్వ్యూల పేరుతో అనవసర ప్రశ్నలు వే స్తూ విసిగిస్తుంటే భరించలేక వారిని తరిమివేసిన సంఘటనలు కూడా జరిగాయి!! ఈ వీడియోలను ప్రసారం చేసి, సన్యాసులు కోపిష్టులంటూ తప్పుడు ప్రచారం చేయడం కూడా జరిగింది. మరో విచిత్రమేమంటే ఏడాదిన్నరకాలంగా ఆధ్యాత్మిక మార్గాన్ని స్వీకరించిన, గతంలో టి.వి.లో పనిచేసిన ఒక మహిళ కుంభమేళా స్నానానికి వచ్చినప్పుడు, కొన్ని ఛానళ్లు ఆమె గతంలో టి.వి.లో పనిచేసినప్పుడు ఫ్యాషన్ దుస్తులు అర్ధనగ్న దుస్తులతో ఉన్న ఆమె ఫోటోలను ప్రసారం చేస్తూ, ఈమె దొంగసన్యాసి అనే ప్రచారం చేయడానికి యత్నించడం మరో విషాదం. ఆమె తాను ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నానని మాత్రమే చె బుతున్నది. కానీ అందుకు చిలవలు పలవలు సృష్టించి తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం కూడా జరుగుతోంది. ఇదే సమయంలో హర్యానా, ఝార్ఖండ్‌ల్లో వున్న నేరగాళ్లు రంగంలోకి దిగారు. హొటల్ రూమ్స్ బుక్‌చేస్తామని, దర్శనాలు చేయిస్తామంటూ ఆన్‌లైన్ లో ప్రకటనలు జారీచేస్తూ, డబ్బులు వసూలు చేసుకొని మాయమైపోవడం జరుగుతోంది. కుంభమేళాలో సాధువుల రూపంలో ఉగ్రవాదులు ప్రవేశించారని వారని పోలీసులు పట్టుకున్నారన్న వార్తలు కూడా వచ్చాయి. యతీంద్రసింహానంద సరస్వతి అనే స్వామీజీ గుడారం వద్దకు ఒక కుర్రవాడు వచ్చి తనను ఆయుష్‌గా పరిచయం చేసుకున్నాడు. అతని ప్రవర్తన అనుమానాస్పదంగా వుండటంతో తరచి తరచి ప్రశ్నిస్తే అతని పేరు ఆయూబ్‌గా తేలింది. ఇతన్ని ప్రశ్నిస్తున్నారు.







## పాకిస్తాన్ ఏడుపు

కుంభమేళా అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, సామాజిక, ఆర్థిక లావాదేవీలు జరిగే కేంద్రం కూడా. ఈనేపథ్యంలో కుంభమేళా పట్ల ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆసక్తి కనిపిస్తోంది. అన్ని దేశాల్లో కుంభ మేళాకు సంబంధించిన వివరాలు తెలుసుకునే యత్నం జరుగుతోంది. పెద్దఎత్తున విదేశీ భక్తులు గంగలో స్నానం చేస్తున్నారు. ఇక మన పొరుగుదేశం పాకిస్తాన్‌లో అన్ని వ్యవస్థలు ఈ కుంభమేళాపైనే తమ దృష్టిని పెట్టా యి. యూట్యూబర్లు, ఛానళ్లు, ఇతర మీడియా మరియు ప్రభుత్వ సంస్థల్లో ఎక్కడ చూసి నా ఈ కుంభమేళా గురించిన చర్చలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. విచిత్రమేమంటే కుంభమేళా గురించి ప్రశంసలు కురిపించి ఇద్దరు యూట్యూబర్లను పాక్ ప్రభుత్వం జైల్లో పెట్టింది కూడా!! పాకిస్తాన్‌లో గూగుల్ సెర్చ్‌ల్లో మొదటి స్థానంలో వుంది కుంభమేళా! రెండో స్థానంలో ప్రయాగరాజ్!! ఇతర ముస్లిం దేశాల్లో కూడా కుంభమేళాపై ఆసక్తి కనబరుస్తున్నారు. టర్కీ వంటి ముస్లిం దేశంనుంచి కూడా ప్రజలు కుంభమేళా స్నానాలు చేసి వెళ్లారు. ఇదిలావుండగా కుంభమేళా సందర్భంగా 2 నుంచి 3లక్షల కోట్ల రూపాయలలావాదేవీలు జరుగుతాయన్న అంశం పాకిస్తాన్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. తాను బిచ్చమెత్తుకునే స్థితిలో ఉంటే భారత్ ఈవిధంగా ఆర్థికంగా సౌభాగ్యపూరితంగా వుండటం దానికి ఎంతమాత్రం నచ్చడంలేదు! అంతకుముందు కుంభమేళాలు జరిగినా ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వల్ల ఇంత పెద్ద ప్రచారం జరగలేదు. ఇంటర్నెట్ పుణ్యమాని ప్రతి ఒక్క అంశం ఇట్టే తెలిసిపోతుండటంతో పాకిస్తాన్‌కు కునుకుపటడంలేదు. ఏడ్చేవాళ్లు ఎప్పుడూ వుంటారు. కానీ వర్తమాన చరిత్ర చెబుతున్న సత్యం ఒకటుంది. ఏంటంటే భారత్‌ను, ప్రధాని నరేంద్రమోదీని చూసి అక్కసు వెళ్లగక్కే ఇతర దేశాల నాయకులు, ప్రముఖులు క్రమంగా సోదిలోకి లేకుండా పోవడం! ఇందుకు గొప్ప తాజా ఉదా హరణ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో!



నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 19-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 247 రూ॥ 6.00




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# రో హౌస్‌లా ... ఓయో రూములా?

## చిత్రపురిలో వెలుగులోకి వస్తున్న భయంకర నిజాలు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- రో హౌస్ లలో నివాసముండేది కేవలం పదుల కుటుంబాలు
- వాటిని గెస్ట్ హౌస్ లుగా మార్చుకున్న వారే అందరూ
- అక్రమ కార్యకలాపాలకు రో హౌస్‌లు అడ్డాలు
- గుట్టు చప్పుడు కాకుండా నీతి మాలిన పనులు
- సాయంత్రం వేళల్లో అనైతిక కార్యకలాపాలు
- ఎవరికీ అనుమానం రాకుండా రో హౌస్ లు ఎంచుకున్నారు
- రో హౌస్‌లు విలాసాలకు అడ్డాలుగా మార్చుకున్నారు
- పైకి మాత్రం అందరూ పెద్ద మనుషులు
- సినిమా వాళ్లంటే ఎవరికీ అనుమానాలు రావు
- సినిమా వ్యవహారాలని ఎవరూ పట్టించుకోరు
- పైకి కనిపించేదంతా సినీ గద్దల సమావేశాలు
- లోపల జరిగేదంతా గుడిసేటి వేషాలు
- అన్ని తెలిసినా కార్మికులు ప్రశ్నించలేదు
- సినిమా వాళ్ల వ్యవహారమని ఎవరూ కలుగజేసుకోరు
- సినిమా వాళ్లకు అదంతా కామన్ అనుకుంటారు
- అందుకే సినీ గద్దలు నీచాలకు దిగజారుతున్నారు
- నివాసాల కోసమని చెప్పి విలాసాలు సాగిస్తున్నారు
- అనైతిక కార్యకలాపాలకు అడ్డాలు చేసుకోవడం దుర్మార్గం
- సినీ గద్దలు ఎంచుకున్న సురక్షిత ప్రాంతం
- విందులు, వినోదాలకు అనువైన స్థలం
- తమ సరదాల కోసం కోట్ల రూపాయల విలువైన భూమిని కొట్టేశారు
- విలాసవంతమైన భవనాలు కట్టేశారు
- కార్మికులకు నిలువ నీడ లేకుండా చేశారు
- తాము మాత్రం తందనాలడడానికి స్థలాలు కొట్టేశారు
- ఆడిషన్ల ముసుగులో అడ్డమైన పనులు చేస్తున్నారు
- సొంత ఇండ్లను సరదా సోకుల కోసం వినియోగించుకుంటున్నారు
- ఎక్కడ కనిపించినా మీడియాలో వార్తలకెక్కుతారు
- రో హౌస్ లలో రంకులెన్ని చేసినా ఎవరూ పట్టించుకోరు
- నిత్యం రో హౌస్ లలో జరిగే తంతు మొత్తం ఇదే...
- నిజంగా అక్కడ జరిగేది సినీ హడావుడి నిజమైతే ఏడాదికి వెయ్యి సినిమాలు రావాలి
- రో హౌస్‌లున్న పెద్దలవి ఏళ్లు గడిచినా ఒక్క సినిమా రావడం లేదు
- మతలబ్ క్యాహై...కుచ్ కుచ్ హోతా హై!!

హైదరాబాద్,నేటిధాత్రి:

నిజాలు నిష్టూరంగానే వుంటాయి. కాని నిజాలే వ్యక్తిని, వ్యవస్థను, సమాజాన్ని నిలబెడతాయి. నడిపిస్తాయి. నిజమే అన్నింటినీ శాసిస్తుంది. నిజాన్ని వినేందుకు, జీర్ణించుకునేందుకు చాల మంది ఇష్టపడరు. అబద్దాలతో, అన్యాయాలతో బతికేవాళ్లకు నిజం గిట్టదు. అలాంటిదే చిత్రపురిలోని రోహౌస్‌పై వెలుగులు చూస్తున్న నిజాలు. చిత్రపురిలో సినీ గద్దలు రోహజ్‌లు ఎందుకు నిర్మాణం చేసుకున్నారు? ఇది మొదటి ప్రశ్న. రోహౌజ్‌లు తీసుకున్న ప్రతి సినీ పెద్దకు అక్కడే కాకుండా అనేక ఇండ్లున్నాయి. నివాసం వుండేందుకు ప్రత్యేకంగా భవంతులున్నాయి. నగరశివారుల్లో ఫామ్ హౌజ్‌లు కూడా వున్నాయి. అయినా చిత్రపురిలో కూడా పెద్దలందరికీ రోహౌజ్‌లు చాలా మందికి వున్నాయి. రోహౌజ్‌లు నిర్మాణం చేసుకున్న వాళ్లలో అతి కొద్ది మాత్రమే అక్కడ నివాసాలుంటున్నారు. అంటే వాళ్లకు ఇతర ప్రాంతాల్లో ఇల్లు లేకపోవడంతో మాత్రమే వుంటున్నారు. కాని మిగతా పెద్దలెవరు? అక్కడ వుండడం లేదు. వుండరు కూడా? కాని వారికి రో హౌజ్‌లు ఎందుకు? కాని రో హౌజ్‌లు ఉదయం వేళ్లలో తాళాలుంటాయి. సాయంత్రం వేళల్లో బల్బులు వెలుగుతుంటాయి ఎందుకు? పొద్దంతా సినిమా షూటింగులు జరిపి సాయంత్రం వచ్చి నిత్యం అర్ధరాత్రుల దాకా దర్శకులు, నిర్మాతలు చేసేదేమీ వుండదు. పొద్దంతా అలసిపోయిన వాళ్లు సాయంత్రాలు ఇళ్లకు చేరుకుంటారే తప్ప రోహౌజ్‌లకు రారు. అసలు రోహౌజ్‌లకు నిర్మాణం చేసుకున్న సినీ పెద్దల కుటుంబాలు అక్కడకు రావు. వచ్చినట్లు కూడా దాఖలాలు లేవు. కాని రోహౌజ్‌లు నిర్మానం చేసుకున్నారు. కార్మికుల పొట్ట కొట్టారు. రోహౌజ్‌లున్న వాళ్లు ఎవరికైనా అద్దెలకు ఇచ్చారా? అంటే అదీ లేదు. మరి ఆ రోహౌజ్‌లను ఎందుకు వాడుకుంటున్నారు? అక్కడ సినిమా కార్యాలయాల బోర్డులు లేవు. ఎందుకంటే అవి ఆవాసాల కోసం నిర్మాణం చేసుకున్న ఇండ్లు. మరి రో హౌజ్‌లు ఇంకెందుకు ఉపయోగపడుతున్నాయన్న ప్రశ్న అందరికీవుంది. కాని ఎవరూ బైట పడరు. కాని అందరికీ తెలుసు. రోహౌజ్‌లలో ఏఏ బాగోతాలు జరుగుతున్నాయో? జరుగుతాయో? తెలియిన వాళ్లు ఎవరూ లేరు. కాని అందరూ సినిమాలో నటించినట్లే నటిస్తున్నారు. ఏమీ తెలియని అమాయకులుగా కనిపిస్తున్నారు. కళ నుంచి కామ కళకు సినిమా ఎప్పుడో మారిపోయింది. అప్పటి నుంచే ఈ దరిద్రమంతా వచ్చి చేరింది. సినిమా పెద్దలుగా చెలమాణి అయిన వారు కొంత మంది బలవంతులు రో హౌజ్‌లు తీసుకున్నారు. అక్కడ సినిమాలకు సంబంధించిన ఎలాంటి సమావేశాలు వుండవు. కనీసం దర్శకులకు చెందిన అసిస్టెంట్లు వుండరు. రచయితలకు చెందిన అసిస్టెంట్లు వుండరు. మరి వాటిని ఏం చేస్తున్నట్లు ? ఎందుకు వినియోగిస్తున్నట్లు? అక్కడ సాగుతున్న అనైతిక కార్యకలాపాలపై అందరికీ తెలుసు. కాని ఎవరూ పట్టించుకోరు. ఎందుకంటే అవి వాళ్ల సొంత ఇండ్లు. అక్కడ ఏం జరిగినా ఎవరూ పట్టించుకోరు. ఆ ధైర్యంతోనే సినీ పెద్దలు విలాసాలకు ఆ రోహౌజ్‌లను వినియోగించుకుంటున్నారు. సినిమా వాళ్లు బైటకు వెళ్తే ఏదో రకంగా మీడియాకు ఎక్కుతారు. సినిమా కోసం వచ్చే అమ్మాయిలు వాటిని ఆసరగా తీసుకొని నిర్మాతలను, దర్శకులపై ఆరోపణలు చేస్తున్నారు. తమను అటూ, ఇటు తిప్పుకున్నారని చెప్పడానికి అవకాశాలుగా మల్చుకుంటున్నారు. అందుకే చాల తెలివిగా సినీ పెద్దలు రోహౌజ్‌లను ఓయో రూములుగా మల్చుకున్నారు. విలాసాలకు కేంద్రాలు చేసుకున్నారు. ఇక్కడ విషయమేమిటంటే ఆ రోహౌజ్‌లున్న దర్శకులుగాని,నిర్మాతలు గాని ఇప్పుడు ఎవరూ సినిమాలు తీయడం లేదు. సినిమాలు కొనడం లేదు. కాని వాళ్లంతా సినిమా పెద్దలు. ఏటా ఓ వంద సినిమాలు నిర్మాణం జరిగితే అందులో ఓ పది సినిమాలు మాత్రమే పెద్ద సినిమాలు విడుదలౌతున్నాయి. ఆ పది సినిమాలలో కూడా ఈ సినీ పెద్దల సినిమా ఒక్కటి వుండదు. ఆ సినిమాలకు దర్శకత్వం వహించేవారు ఎవరూ వుండరు. కాని నిత్యం రోహౌజ్‌లకు ఎవరో వస్తుంటారు. వేళా పాళా లేకుండా వస్తుంటారు పోతుంటారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే ఆ రోహౌజ్‌లకు వచ్చేవారు ఆ నిర్మాతలు కాదు. ఆ దర్శకులు కాదు. ఇతర సాంకేతిక నిపుణులెవరూ కాదు. సంగీత దర్శకులు కాదు. పాటల రచయితలు కాదు. గాయకులు కూడా కాదు. మరి ఎవరు వస్తున్నారు? ఎందుకు వస్తున్నారు? అన్నది కూడా ఎవరికీ తెలియదు. సహజంగా గేటెడ్ కమ్యూనిటీలలోకి ఎవరు పడితే వారు రారు. రాలేదు. కాని ఎవరెవరో వస్తున్నారు. అంటే ఆ సినీ పెద్దలకు సంబంధించిన వారు మాత్రమే రాగలరు. అక్కడ ఏమైనా సినిమా సిట్టింగులు జరుగుతున్నాయా? అంటే అదీ లేదు. అక్కడ సినిమాలకు సంబంధించిన కథా చర్చలు జరిగినట్లుగాని, జరుగుతున్నట్లు గాని కనిపించదు. ఇక అక్కడ ఏమైనా ఆడిషన్లు జరిగే అవకాశం వుందా? అందుకు సరిపోయే వసతులు అక్కడ వుండే అవకాశం లేదు. సహజంగా సినిమాలకు సంబందించి ఆడిషన్లన్నీ స్టూడియోలలోనే జరుగుతుంటాయి. దాంతో రోహౌజ్‌లను సినిమా అవసరాలకు కూడ వినియోగిస్తున్నట్లు ఎక్కడా సమాచారం లేదు. మొత్తంగా చిత్రపురిలో వున్న రోహౌజ్‌లలో అసాంఘీక కార్యకలాపాలు గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్నాయన్నది వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల ఓ ఆరు రోహౌజ్‌లను కూల్చేయాలని అధికారులు నోటీసులు జారీ చేసి, నాలుగు కూల్చేశారు. ఆ రోహౌజ్‌లు కూల్చేస్తున్న సమయంలో అక్కడ డ్రగ్స్‌కు సంబంధించిన కొన్ని ఆనవాళ్లు దొరికినట్లు, వాటిని గుట్టు చప్పుడు కాకుండా కాల్చేసినట్లు కూడా తెలుస్తోంది. అంటే రోహౌజ్‌లలో జరగకూడని దరిద్రాలన్నీ జరుగుతున్నట్లు ఈ సంఘటన ద్వారా అర్ధమౌతోంది. సినిమా నిర్మాణానికి చెందిన వాళ్లు పెద్దగా వుండకపోవడం, కొన్ని రోహౌజ్‌లు కిరాయిలకు ఇవ్వడం కూడా జరిగింది. వాటిలో ఎవరు వుంటున్నారన్నది కూడా ఎవరికీ తెలియదు. ఈ విషయాలు కార్మికులందిరికీ తెలుసు. కాని ఏమీ చేయలేని పరిస్తితి. ఎవరికీ చెప్పుకోలేని నిస్సహాయ స్థితి. కార్మికులకు సంబందించిన భూములను ఆక్రమించి పెద్దలుగా చేలామణి అవుతున్న వారు గద్దలై వాలి, రోహౌజ్‌లు నిర్మాణాలు చేసుకున్నారు. వారి సరసల్లాప కార్యకలాపాలకు వేధికలు చేసుకుంటున్నారు. ఇక్కడైతే ఎవరికీ అనుమానం రాదు. ఎవరు అనుమానించే పరిస్దితి అసలేవుండదు. ఎవరొస్తున్నారు..ఎవరు వెళ్తున్నారని ఎవరూ ఆరా తీయరు. ఒక వేళ ఎవరైనా అడిగితే సినిమాకు సంబంధించిన విషయాలని అంటారు. కామసూత్ర సినిమా తీసేవారు కళాత్మకంగా తీస్తే ఎవరు చూస్తారు? అన్నట్లు సినిమాలలో నీతులు చెప్పేవారంతా ఇలా నీతి మాలిన పనులే చేస్తారని చెప్పడానికి రోహౌజ్‌లలో జరుగుతున్న బాగోతాలే నిదర్శనమని అంటున్నారు. ఇప్పుడు సినిమాలు తీసేవారులేరు. సినిమాలలో ఇతరులకు అవకాశాలిచ్చే పరిస్దితుల్లో లేరు. కొత్త వాళ్లు ఔత్సాహికులు సినిమా తీస్తే ధియేటర్లు గుప్పిట్లో పెట్టుకొని ఆ సినిమాలను తమ సినిమాలగా చెప్పుకొని పెద్దలుగా చెలామణి అవుతున్న వారే చిత్రపురిలో పాతుకుపోయారు. సినిమాలలో సంపాదించాల్సినంత సంపాదించారు. కార్మికుల భూములను కొల్లగొట్టారు. విలాసాల కోసం రోహౌజ్‌లు నిర్మాణం చేసుకున్నారు. అక్కడ వేయాల్సిన అడ్డమైన వేషాలు వేస్తున్నారని సమాచారం. చిత్రపురి అనేది ఒక పవిత్రమైన స్థలంగా చూసుకోవాలి. ఎందుకంటే నివాసాలు ఎప్పుడూ అనైతిక కార్యకలాపాలకే అడ్డాలు కాకూడదు. సినిమా పరంగా అక్కడ ఏవైనా గొప్ప కార్యాకలాపాలు జరిగినట్లు, జరుగుతున్నట్లు గాని ఇప్పటి వరకు లేదు. అయినా నివాసాల సముదాయాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటే గుట్టు చప్పుడు కాకుండా, ఇతరలకు ఇబ్బందులు కాకుండా మసలుకుంటారు. కాని చిత్రపురిలో ఏం జరిగినా ఎవరూ అడిగేవారు వుండదు. అటు వైపు తొంగి చూసే వారు కూడా వుండరు. రోహౌజ్‌లలో వినోదాలు జరుగుతున్నా సినిమా వాళ్లంటేనే వినోదం...వారు చేసేదే సల్లాపం అనుకుంటారు. అందుకే చిత్రపురిలో సినీ గద్దలు ఆడింది ఆట...పాడింది పాట అవుతుందంటున్నారు. అదికారులు దృష్టిపెడితే అందరి ముసుగులు తొలగిపోతాయంటున్నారు.




# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY





ఆదివారం 19-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 247 రూ॥ 6.00




## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల

6 లో



## బడ్జెట్‌లో కొత్త ఆదాయ పన్ను చట్టం

- మరింత సరళతరంగా ఉండేలా చర్యలు
- పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ
- కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

6 లో

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో

# సహకారానికి అంగీకారం

- సింగపూర్‌లో బిజీగా సీఎం రేవంత్
- మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.



-సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు

6 లో

## సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సెమికండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభి, వృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమికండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలం గాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు

## నదుల అనుసంధానంతోనే కరువు దూరం



- బనకచర్ల ద్వారా గోదావరి నీటిని తరలిస్తా
- ఏపీకి పోలవరం ప్రాజెక్ట్ జీవనాడి
- ఎన్టీఆర్ రాజకీయంగా చరిత్ర సృష్టించారు
- మైదుకూరు పర్యటనలో సీఎం చంద్రబాబు

**కడప,నేటిధాత్రి:**
నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మోసం

6 లో

## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
- స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్



**గుంటూరు,నేటిధాత్రి:**
స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య

6 లో

## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉంది : నారా లోకేశ్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

## మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం
- మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్
- ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం

6 లో

## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

- మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం
- దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్

6 లో

## తెలంగాణకు కాంగ్రెస్ చేసిన పాపాలు అంతా ఇంత కాదు

కాలువల తవ్వమంటే గత్వాన్ని తవ్వుతున్నారు : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణకు కాంగ్రెస్ నాయకులు చేసిన పాపాలు అంతా ఇంత కాదని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుంటుపడిందని ఒక్కసారి గతాన్ని చూసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నేతలను కాలువలు తవ్వమంటే గతాన్ని తవ్వుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణకు సాగునీటి రంగం విషయంలో చేసిన పాపాలు తవ్వితే పుట్టల నుంచి పాములు వచ్చినట్టు వస్తాయని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా మధ్యంతర ఉత్తర్వులు ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలోనే మహబూబ్‌నగర్ అభివృద్ధి జరిగిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ ఏ పనిచేయలేదని అనే మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా సరే తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలిచి చూపించాలని సవాలు విసిరారు. విభజన చట్టం సెక్షన్ 89 కాంగ్రెస్ తెచ్చింది కాదా.. దాని ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి కేసీఆర్ ఒప్పుకుంటే బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులు వచ్చేవా అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే సెక్షన్ 3 ప్రకారం నీళ్ల పంపిణీ జరగాలని కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కేసీఆర్‌ను ఇంకా విమర్శిస్తూ ఉంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అని ఆయన కొనియాడారు. కేసీఆర్ హయాంలో పాలమూరులోని పది లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒకసారి రికార్డులను తెప్పించుకోవాలని సూచించారు. పాలమూరు నుంచి వలసలు తగ్గించింది కేసీఆర్ కాదా ని ప్రశ్నించారు. పాలమూరు వెనకబడటానికి ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్‌దే పాపం అని ఆయన విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ను కేంద్రం వెనక్కి పంపడానికి కుట్రదారులు ఎవరో ముందు ఉత్తమ్ కనిపెట్టాలని అన్నారు.

# అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

- తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర : మాజీ మంత్రి హరీశ్‌రావు



- కులగణనతో రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు
- ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి.. హరీశ్‌రావు డిమాండ్

6 లో

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే చూస్తున్నట్లుందని అన్నారు.



## ఎన్టీఆర్‌తో నా పెళ్లికి జనమే సాక్షి

- కొందరు దుర్మార్గులు 29 ఏళ్లుగా వేధిస్తున్నారు
- ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి ఆవేదన

**హైదరాబాద్,నేటిధాత్రి:**
లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళులర్పించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్‌టిఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న మీ అత్తాగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్‌టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

## 13 కిలోమీటర్లు...13 నిమిషాలు

### గుండె తరలింపునకు మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపించారు. జనవరి 17వ తేదీన రాత్రి 9.30 నిమిషాల సమయంలో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. చాలా సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు.. వైద్యులు, ఆస్పత్రి వర్గాల సహకారంతో ఆ ప్రయత్నం సఫలమైనట్లు తెలుస్తోంది.



నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
19-01-2025 ఆదివారం

# ఎమ్మెల్యే ఆదేశాలతో ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

**గంగాధర, నేటిధాత్రి :**
మండల కేంద్రంలోని 9వ వార్డ్ లో ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ సరిపోక కరెంట్ సమస్య ఉందని అక్కడి ప్రజలు చెప్పడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినతిపత్రం ఇవ్వగా, ఎమ్మెల్యే ఆదేశాలమేరకు విద్యుత్ అధికారులు పరిశీలించి 25%కెవి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ బదులు 63 %కెవి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి శనివారం విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ ను బిగించారు. విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి లత, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మారుతి నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు

**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో %+బీవీ% నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన 69 మంది విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా 'ఒమేగా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్' - హైదరాబాద్'లో 32 మందికి, కిమ్స్ హాస్పిటల్ సికింద్రాబాద్ నందు 17 మంది, 'భాస్కర మెడికల్ కాలేజ్ హాస్పిటల్ హైదరాబాద్'లో 20 మందిని ఎంపికై నేడు ఉద్యోగ నియామకాలు చేపట్టి నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ %ఎ% కరస్పాండెంట్ డా.ఎస్. ఎల్. కాంతారావు, ప్రిన్సిపాల్ డా.బి. సుబ్బరాజు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించినారు. నర్సింగ్ వృత్తి పవిత్రమైనది, విధి నిర్వహణ బాధ్యతతో చేపట్టాలని, స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించినారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి మరియు ఒమేగా హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, భాస్కర మెడికల్ కళాశాల %ఎ% హాస్పిటల్ వారి మేనేజ్‌మెంట్కు ధన్యవాదాలు తెలిపినారు.



# కొమురవెల్లి మల్లన్న 'పట్నంవారం'

- హైదరాబాద్ నుంచి తరలివెళ్లనున్న వేలాదిమంది భక్తులు
- భారీ ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**కొమురవెల్లి (చేర్యాల), నేటిధాత్రి :**
కొమురవెల్లి క్షేత్రం పట్నంవారానికి సిద్ధమైంది. మల్లన్న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టం సేవల్లో శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన వేలాదిమంది భక్తులు తరలివెళ్లనున్నారు. లక్షలాది మంది తరలివచ్చే మహోత్సవ ప్రారంభానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.



**పట్నంవారం అంటే..**
సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా ఆచరిస్తారు. మేడలాదేవిని వివాహమాడిన సేవల్లో యాదవులకు ఈ ... హైదరాబాద్‌కు చెందిన యాదవ భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా అక్కడకు ... శుభ్రం చేసుకొనుండానే స్వామివారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు. ఆదివారం తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి పుణ్యస్నానమాచరిస్తారు. బోనం తయారుచేయడానికి స్థానికంగానే కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేస్తారు.
మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం తయారుచేసి పట్నంవేసి సహాపంక్తి భోజనం చేస్తారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యాం సమర్పిస్తారు. అలాగే స్వామివారి తోబుట్టువు అయిన ఎల్లమ్మకు బోనాలు నివేదిస్తారు. మరుసటి రోజైన సోమవారం హైదరాబాద్‌కు చెందిన యాదవ పూజారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. తరువాత వచ్చే ఆదివారాన్ని లష్కర్ వారంగా పిలుస్తారు.

# మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి తెలుగుదేశం నేతలు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయ్యారని చేశారు అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 200 సీట్లు ఎమ్మెల్యే స్థానాలు ఎన్టీ రామారావు గెలిపించి రికార్డు స్థాయిలో దేశంలోనే పేరు గాంచిన వ్యక్తి అని కొనియాడారు రాష్ట్రంలో మహిళలకు విశ్వవిద్యాలయాలు రైతులకు సబ్సిడీ రెండు రూపాయల కిలో బియ్యం పథకం ఎన్టీ రామారావు అనేక సంక్షేమ అభివృద్ధి పనులు పేద ప్రజలకు చేశారని గుర్తు చేశారు ప్రతి ఎమ్మెల్యే ప్రతి గ్రామం సందర్శించి అక్కడున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఎన్టీ రామారావు నిబంధనలు పెట్టారని ఆయన పేర్కొన్నారు గ్రామస్థాయిలో కూడా ప్రజలు చైతన్యవంతులయ్యారని ఎన్టీ రామారావు తెచ్చిన పథకాల వల్లనే కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏంటి రామారావు కీలక పాత్ర పోషించారని బి రాములు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు హొటల్ బలరాం బాలరాజ్ న్యాయవాది శాకీర్ హుస్సేన్ బాలకృష్ణ ఫ్యాన్స్ అభిమాని దస్తగిరి ఎండి గౌస్ కొత్త గొల్ల శంకర్ గంధం కృష్ణయ్య ఫారూఖ్ మేదరి బాలయ్య గంధం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం పండ్లు పంచిపెట్టారు.

# స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

**భద్రాచలం, నేటిధాత్రి :**
కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ తెల్లం వెంకటరావు భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, కోనేరు రాము, అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్పా, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తుము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



పరిమి శ్రీనివాసరావు ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు గారు చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన దళిత బిసి వర్గాలు మహిళలకు చేరువయ్యాయని అయినా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మండల వ్యవస్థ తీసుకొచ్చి సుధీర్ ప్రాంతాలు ప్రయాణించాల్సిన ప్రజల యొక్క కష్టాలు పోగొట్టి మండల వ్యవస్థ తీసుకొచ్చి వారికి అన్ని శాఖలు ఒక దగ్గరగా తీసుకొచ్చి ప్రజలకు సమస్య పరిష్కారానికి కృషి చేశారని వారు వారు ఆయన యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు తెలుగుదేశం పార్టీ సభ్యుడు కూడా శ్రీనివాసన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ ఆశయంతో అయితే పార్టీని ఎన్టీఆర్ స్థాపించారు ప్రజలకు కూడు గూడు గుడ్డ నినాదం తోటి సమీక్ష పథకాలను పేద ప్రజలందరికీ తీసుకొచ్చి మహిళలకు ఆస్తిలో సమాన కు హక్కు భద్రాచల ని అభివృద్ధి చేసిన కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి.

# భగవంతుని సేవలో తరించాలి

➤ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ➤పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
భగవంతుని సేవలో తరించాలి అని నూతనంగా ఎంపికైన మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులతో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పాలకమండలి నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవ లభించడం ఇది పూర్వ జన్మ సుకృతం అని, భగవంతునికి చేరువగా చేరి సేవ చేసుకొనే అవకాశం చాలా అరుదుగా మాత్రమే లభిస్తుందన్నారు. మన్యం కొండ దేవస్థానాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ దేవాలయ విశిష్టత తెలుసునని, అందుకే దేవాలయ అభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భక్తులకు అధునాతన సౌకర్యాలు ఏమి కావాలో వాటిని గుర్తించి అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మన్యం కొండ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, కాబట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్యం కొండ దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్



ను ఆవిష్కరించారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివా రికి ప్రత్యేక నిర్వహించారు, వేదపండితులు ఎమ్మెల్యే కు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, మరియు మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కత్తులు పట్టిన కసిరెడ్డి



**కల్వకుర్తి/నేటిధాత్రి :**
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాగా జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే రెండు చేతులతో కత్తులు, బాకులు పట్టుకొని ఫోటోలకు ఫోజు ఇవ్వడంతో సర్వత్రా చర్చనీయాంశమయింది. ఎమ్మెల్యే రెండు చేతులలో కత్తులు పట్టుకొని హంగామా చేయడాన్ని ప్రజలు, సీనియర్ సిటిజన్స్ అమితాసక్తితో చర్చించుకున్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి ఈ రకంగా రెండు చేతుల్లో కత్తులు బాకులు ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు అనుకుంటున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మెట్‌పల్లి, నేటిధాత్రి :**
విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంలో గోధూర్ గ్రామం తిమ్మాపురం గ్రామం వేములకుర్తి గ్రామం మరియు మెట్పల్లి మండలం వెంకట్రావుపేటలో నందమూరి తారక రామారావుకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ అడా కమిటీ మెంబర్ తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు కోరుట్ల నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు పోతాని సత్యం ఇబ్రహీంపట్నం మండల మాజీ అధ్యక్షులు శ్రీ గుజ్జుల రమేష్ మెట్పల్లి పట్టణ మాజీ అధ్యక్షులు జగ్రిపోతుల చందు మరియు



కోపూరి వెంకట్రావు కర్ణవర్తుల ప్రభాకర్ ధర్మపురి బోయగోని గంగాధర్ ఎన్టీఆర్ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో అంకుసాపూర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగంప్రవీణ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం అంక్సాపూర్ గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగిందని ఇందులో జిల్లా స్థాయిలోని పలు గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొనడం జరుగు తుందని అలాగే క్రీడలతో ఆరోగ్యం గాను ఉత్సాహంగాను ఉండటం ఆరోగ్యంలో



ఒక భాగం అని యువత ముందుకు వచ్చి క్రీడా రంగంలో జిల్లా స్థాయిలో పాల్గొంటూ ఇంకా ముందుకు వెళ్లాలని ఈ సంద ర్భంగా తెలియజేశారు ఇట్టి టోర్నమెంట్ కార్యక్రమంలో ఏఎంసిడైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగల రాజు మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ ఆత్మకూరి తిరుపతి పొన్నాల లక్ష్మణ్ గౌడ్, మీరాల శ్రీనివాస్ శ్రీకాంత్ పవన్ శ్రీనివాస్ కంకణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

➤కమిషనర్‌తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేయర్
➤బల్దియాకు చెందిన వివిధ విభాగాల జట్ల మధ్య ఉత్కంఠగా కొనసాగిన క్రికెట్ పోటీలు

**వరంగల్, నేటిధాత్రి :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన ఉద్యోగులు సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి ప్రత్యేకం గా క్రీడా పాలసీనీ రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారనీ అన్నారు. బల్దియా తరఫున వివిధ క్రీడాంశాల్లో ఉఈ నెల 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, క్రికెట్, చెస్, బ్యాడ్మింటన్ తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహిస్తున్నామని, కార్పొరేటర్‌లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు కూడా ఇట్టి పోటీల్లో పాల్గొంటారని, మహిళా కార్పొరేటర్ లకు ఇండోర్ గేమ్స్ పురుష కార్పొరేటర్‌లకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. జిడబ్ల్యూ ఎంసీ



కమిషనర్ అశ్వినీ తానాజీ మాట్లాడుతూ మేయర్ ఆదేశం మేరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని ఔట్ డోర్ గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ను నిర్వహిస్తున్న మని బల్దియా ఉద్యోగులు సిబ్బందితో పాటు కార్పొరేటర్లు కూడా ఇందులో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భం గా మేయర్ కమిషనర్‌లు బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్ మలేరియా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, పిఆర్ఓ ఆయూబ్ అలీ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో పారదర్శకత, వేగవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్**

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
కేసుల విచారణలో పారదర్శకత, వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ అధికారులు మరియు కోర్టు లైజన్ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసుల విచారణలో పారదర్శకత, వేగం, మరియు న్యాయ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే, కోర్టు సంబంధిత రికార్డుల నిర్వహణ, సమన్లు, వారంట్లు అమలు




చేయడం, మరియు కేసులపై సమయానికి నివేదికలు సమర్పించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.నేరస్థులకు కచ్చితంగా శిక్ష పడేటట్టు చూడాలని అన్నారు. జిల్లా పోలీసుల పనితీరును మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకాలు మరియు సలహాలను ఈ సమీక్ష సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డీ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీ ఆర్ బీ డీ ఎస్పీ రమణా రెడ్డి, వర్టికల్ డీ ఎస్పీ సుదర్శన్ మరియు ఇతర సిబ్బంది పి ఆర్ ఓ పాల్గొన్నారు.

# 23న వికలాంగులు సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జుక్కల్ ఎమ్మెల్యే తోట**

**కామారెడ్డి జిల్లా /జుక్కల్ నేటిధాత్రి :**
జుక్కల్ నియోజకవర్గంలోని వికలాంగులకు కామారెడ్డి జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేయుటకు గాను జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు ఆలీం కో సంస్థ ద్వారా నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తున్న ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను



ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల వాసులకు జనవరి 23వ తేదీన, ఉదయం 9 గంటల నుండి బిచ్కుంద మండలంలోని రైతు వేదికలో శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరం ప్రారంభిస్తున్నామని, శిబిరానికి వచ్చేవారు కచ్చితంగా సదరం సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డు అసైన్ సెంటర్లో అప్లై చేసిన రిసిప్ట్ ను వెంట ఖచ్చితంగా తీసుకురావాలని అయితేనే వికలాంగులు శిబిరంలో పాల్గొనాలని ఒక ప్రకటనలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అర్హులైన వికలాంగులు శిబిరం క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్లను పొందాలని ఎమ్మెల్యే తెలిపారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**బీసీ రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్ నేత**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆద్వర్యంలో హైదరాబాదులో ఏర్పాటు చేసిన బిసి మేధావుల సదస్సులో తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం బీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లను బిసిలకు కేటాయించాలని , ఉద్యోగులకు సీ.పి.యస్. విధానాన్ని తొలగించి ఓ.పి.యస్. తీసుకురావాలని ఉద్యోగులకు ఓ.పీ.యస్. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, 317 జి.ఓ. భాదిత ఉద్యోగులకు న్యాయం చేయాలని, కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్, గెస్ట్, మొదలైన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లో రిజర్వేషన్లను కల్పించాలని, అందుకు అవసరం అయితే రాజ్యాంగం మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధు సూదనాచారి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, కామారెడ్డి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చింతల శంకర్, అఖిల పక్ష ప్రజా ప్రతినిధులు ఉద్యోగ ఉపాధ్యాయులు, న్యాయవాదులు, డాక్టర్లు, వివిధ పార్టీల ప్రతినిధుల కుల సంఘాల బాధ్యులు, ప్రజా సంఘాల నేతలు, సమాజ సేవకులు, మీడియా ప్రతినిధులు, మహిళా యువజన విద్యార్థి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రోలో గుండె తరలింపు!

**హైదరాబాద్, నేటిధాత్రి :**
గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో.. హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను.. లక్డీకపూల్ లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటు వంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపింపారు. శుక్రవారం రాత్రి 9.30 నిమిషాల సమయం లో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. చాలా సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు.. వైద్యులు, ఆస్పత్రి వర్గాల సహకారంతో ఆ ప్రయత్నం సఫలమైనట్లు తెలుస్తోంది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
19-01-2025 ఆదివారం

# పరకాలలో ఘనంగా సీనియర్ ఎన్టిఆర్ 29 వర్ధంతి

**పరకాల, నేటిధాత్రి :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిసందర్భంగా నియోజకవర్గం నాయకులు కందుకూరి నరేష్,టౌన్ అధ్యక్షులు చీదురాల రామన్న, ప్రధాన కార్యదర్శి శంకర్ ల ఆధ్వర్యంలో స్థానిక వెలమవాడలోని టీడీపీ గద్దె వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి నల్ల రవి,ముక్కిరాల జనార్దన్ రావు,వల్లల హరీష్, దండుగుల అశోక్,ఎన్టీఆర్ అభిమాన సంఘం,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# నర్సంపేటలో బడా బాబులకే భరోసా..?

## పేదోళ్లకు ఒక న్యాయం?... ఉన్నోళ్ళకు ఒక న్యాయం?..!

- నిబంధనలకు విరుద్ధంగా భవన అక్రమ కట్టడాలు
- భవన నిర్మాణ హద్దులను తుంగలో తొక్కిన వైనం
- అక్రమ భవన నిర్మాణ సెట్ బ్యాక్ పట్ల మున్సిపల్ అధికారుల ఆంతర్యమేమిటి..?
- అక్రమ కట్టడం పట్ల నోటీసులు ఇచ్చిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..
- అధికారుల డిమాండ్ నోటీసులకు విలువ లేదా..?
- అక్రమ కట్టడాలపై అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న పట్టణ పేద ప్రజలు
- బిల్డింగ్ నిర్మాణాలు ఆపాలని నోటీసులు ఇచ్చాం..
- నోటీసులు ఇచ్చినం త్వరలో తీసుకుంటాం..
- నర్సంపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సంధ్యారాణి

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ధనికుల రాజ్యమే నడుస్తున్నది. వారు చెప్పిందే అధికారులు వినాలి. వారు చేస్తున్నది అధికారులు వేచి చూడాలి. పేదవాళ్లకు నష్టం జరిగిన మాకు సంబంధం లేదు. భవన నిర్మాణాలు ప్రభుత్వ నిబంధన వేరకు నిర్మించం. మాకు నచ్చిన విధంగానే కట్టడాలు చేపడతాం.మాకు పలుకుబడి, దబ్బు ఉన్నది. నిర్మాణం సమయంలో భవన సెట్ బ్యాక్ పట్ల మున్సిపల్ సిబ్బందికి సంబంధం ఉండదు.ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోరు.పేదోళ్లు ఒక్క ఇటుక పెద్ద గోడ మొదలుపెట్టిన చాలు ఈగల్లా వాలిపోయి ఎలాంటి వాటినైనా కూల్చేస్తారు. ఇది నర్సంపేటలో జరుగుతున్న మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యపు వ్యవహారమని అందులో ఉన్న ఆంతర్యము ఏమిటని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నర్సంపేటలో బడా బాబులకే భరోసా కల్పిస్తున్నారని..? పేదోళ్లకు ఒక న్యాయం...ఉన్నోళ్ళకు ఒక న్యాయం..! అని అన్నట్లుగా ఉందని పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహా రం మొత్తం నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డుకు గల ఒక కార్పొరేట్ స్థాయి భవనం నిర్మాణం ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా చేపడుతూ ఉండడం పట్ల వివిధ రకాల ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు నెక్కొండ రోడ్డు కు గల గ్రీన్ ల్యాండ్ పార్కు వెనుక భాగంలో కార్పొరేట్ స్థాయి భవనాన్ని మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేస్తున్నారని పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు. ఆ భవనానికి 30 ఫీట్ల రోడ్డు ఉండగా రోడ్డు నుండి సెట్ బ్యాక్ తో మూడు మీటర్ల దూరం ఉండాల్సి ఉంటుంది. అలాగే భవనానికి మూడు వైపుల రెండు మీటర్లు సెట్ బ్యాక్ ఉండాల్సి ఉంది. కానీ వారి యొక్క పలకబడితో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కే సెట్ బ్యాక్ ఉండాల్సిన భూమిని కూడా భవన నిర్మాణంలోని కలిపి సెట్ బ్యాక్ లేకుండా కార్పొరేట్ స్థాయి భవనాన్ని నిర్మాణం చేపడు తున్నారని ఆరోపణలు ఎదురైతున్నాయి. ఇది సంబంధిత మున్సిపల్ అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మిడిల్ క్లాస్ నుండి పేద ప్రజలు వాళ్లు ఆవాసం పొందేందుకు చిన్న చిన్న ఇండ్లు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే గద్దల్ల వాలిపోయే మున్సిపల్ సిబ్బంది ఇది లేదు అది లేదు. ఇది తక్కువ ఉంది అది తక్కువ ఉంది. ఇది నిబంధనలకు వ్యతిరేకంగా కడుతున్నారు అంటూ కూల్చేసిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బడాబాబులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తే మున్సిపల్ అధికారులు వారికే భరోసా ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు.పట్టణ ప్రకృతివనం వెనుక నిర్మిస్తున్న కార్పొరేట్ స్థాయి భవనం నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని మున్సిపల్ అధికారులకు తెలిసినప్పటికీ తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని దీనిపట్ల సంబంధిత భవన నిర్మాణ యాజమాన్యం, అధికారుల మధ్య ఉన్న ఆంతర్యం ఏమిటో అని పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.ఐనప్పటికీ నిర్మాణ పనులు మాత్రం చకచక నడుస్తున్నాయని ఆ అక్రమ నిర్మాణ పనులు మున్సిపాలిటీ అధికారులకు,సిబ్బంది కనబడుట లేదా అని పట్టణ ప్రజలు,ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారుల తీరుపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటిపైన సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న భవన నిర్మాణానికి చెక్ పెట్టాలని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీ అధికారులు బడా బాబులకే ప్రాధాన్యత ఇస్తున్నారని అనే ఆరోపణలు కొట్టిపడేసేలా చర్యలు చేపట్టినా లేదా అన్ని వేచిచూడాల్సిందే..!

### నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణ పనులు..

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని నెక్కొండ రోడ్ గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనక భాగంలో భవనం నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుపుతున్నారు. .సమాచారం మేరకు నిర్మాణ పనులను పరిశీలన చేసినం అని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిని సంధ్యారాణి తెలిపారు.

### షోకాజ్ నోటీసులు ఇచ్చినం..

నిబంధనలకు వ్యతిరేకంగా భవన నిర్మాణం పనులను ఆపాలని సంబంధిత యజమానికి షోకాజ్ నోటీసులు ఇచ్చాము.గడువు లోపు వివరణ ఇవ్వాలి లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిని సంధ్యారాణి వివరణ ఇచ్చారు.

### కమిషనర్ ఆదేశాలతో చర్యలు తీసుకుంటాం..

నెక్కొండ రోడ్డుకు గల గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనుక భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు.అది నిబంధనలకు విరుద్ధంగా కడుతున్నారని మా దృష్టికి వచ్చింది.మా సిబ్బంది వెళ్లి పరిశీలన చేశారు.వాస్తవమే అని తేలింది.సంబంధిత యజమానికి మున్సిపాలిటీ సిబ్బందితో నోటీసులు అందజేశాం.మున్సిపాలిటీ కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాము అని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారి వీరస్వామి గౌడ్ వివరణ ఇచ్చారు.

# గ్రామాల్లో పెరిగిపోతున్న కుక్కల బెడద

## ఒక్కో గ్రామంలో పదులసంఖ్యలో కుక్కల గుంపులు

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల మండలంలోని పలు గ్రామాలలో ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేయడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పలుచోట్ల పాఠశాలకు వెళ్ళే విద్యార్థులపై దాడులకు దిగుతున్నాయని సమాచారం వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ఉండే కుక్కలు దారిన పోయే వారిపై దాడి చేసిన సందర్భాలు గతంలో ఉన్నాయి. వాహనాలపై ప్రయాణించే వారిని కుక్కలు గుంపులుగా వెంబడిస్తున్నాయని కుక్కల సమస్యపై గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శులకు,సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఫలితం ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు.గతంలో మాదారం శివారులలో మూగజీవాల,పశువుల పై కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీసిన విషయం తెలిసిందే అదిఅలా ఉండగా ద్విచక్ర వాహనాల పై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు.మండలంలో దాదాపుగా ప్రతి గ్రామంలో సుమారు 20 నుంచి 50 వరకు కుక్కలు ఉన్నట్లు సమాచారం పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే పట్టణంలో పరిసర గ్రామాలలో ఈ పరిస్థితి తెలెత్తుతుంది చెప్పవచ్చు, దీంతో వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండడంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు.వెంటనే అధికారులు స్పందించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# ఐఎన్‌టియుసి (ఎఫ్) హనుమకొండ జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్‌గా సూరం నరసింహ స్వామి నియామకం

**హనుమకొండ, నేటిధాత్రి(లీగల్) :**
ఐ ఎన్ టి య సి (ఎఫ్) హనుమకొండ జిల్లా లీగల్ సెల్‌హొ ప్రెసిడెంట్ గా సూరం నరసింహ స్వామిని మరియు జనరల్ సెక్రటరీగా కొంతం నాగేశ్వర్ ను నియమిస్తూ ఐ ఎన్ టి యు సి (ఎఫ్) రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ బుద్ధారం మురహరి తేది:-16-01-2025 నాడు ఉత్తర్వులు జారీచేశారు. గత కొంత కాలంగా వీరు కార్మికులకు న్యాయ సహాయం అందిస్తున్నారు. వీరియొక్క సేవలను గుర్తించి వీరిని ఈ పదవులలో నియమించారు., తమ మీదహొ నమ్మకంతో తమకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు స్వామీనాథ్ జస్వాల్ జి గారికి మరియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బుద్ధారం మురహరి గారికి మరియు కార్యవర్గ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకం పై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎంఎఫ్ఎఫ్ మండల అధ్యక్షులుగా కోగిల అరవింద్

## ప్రధాన కార్యదర్శిగా బొచ్చు నవదీప్

**పరకాల, నేటిధాత్రి :**
మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పట్టణ కేంద్రంలోని అమరధామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకు శంకర్ మాదిగ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరుగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎంఎఫ్ఎఫ్ మండల అధ్యక్షునిగా కోగిల అరవింద్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా బొచ్చు నవదీప్ మాదిగలను ఏకగ్రీవంగా ఎనుకున్నట్టు తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన విద్యార్థులను అధిక సంఖ్యలో భాగస్వాములను చేసి సభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు రాజశేఖర్,రాకేష్,నవనీత్ మాదిగలు,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,డప్పు కళాకారుల సంఘం నాయకులు కోగిల రవి డబ్బాల్,మడికొండ ప్రమోద్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడదతో వణికిపోతున్న జనం

- కోతుల బీభత్సవం... వెంటపడి కరుస్తున్న వైనం
- కోతుల బెడద తప్పించండో మహా ప్రబో!

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండలంలో కోతులు హడలెత్తిస్తున్నాయి. కుక్కలను మించి కోతుల భయమే మండలంలోని ప్రజలను వెంటాడుతుంది మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో ఇదే తంతు జరుగు తుంది.చిన్నపిల్లలను కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరి చాయి.కోతుల బెడద తీవ్రంగా ఉందని మహిళలు ప్రజలు చిన్నపిల్లలు భయపడుతు న్నారు. వనం వీడింది జనంలోకి వచ్చింది మీ ఊరొచ్చా మీ ఇంటికి వచ్చా అంటూ ఇప్పటికే ఊర్లో సెటిల్ అయింది. కాయలు పండే కాదు మనుషులని జంక్ ఫుడ్ గడిచిన శతాబ్దం నుంచి కోతుల జనాభా అంతకంతా పెరుగుతున్నది ఇప్పుడు మండల కేంద్రంలో తక్కువలో తక్కువగా 500 నుండి750 వరకు కోతులు ఉన్నాయి. ఇంటి తలుపులు వేయడం మరిచారో ఇక అంతే సంగతులు కోతులు ఇండ్లలోకి చేరి వంట సామానులు దుస్తులు ఆహార పదార్థాలు చిందర వందర చేస్తూ భయ భ్రాంతులను సృష్టిస్తున్నాయి దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొనాల్సి వస్తుంది రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే భయపడుతున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల వద్ద,హాస్టల్ వద్ద విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తు న్నాయి ఇప్పటికైనా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు మండల అధికారులు ప్రభుత్వం స్పందించి కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- మహిళలను అన్ని రంగా లల్లో అభివృద్ధికై ప్రభుత్వం కృషి
- సర్వే జరుగుతున్న తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ వారి ప్రజ్వల్ సంఘం ఆధ్వర్యంలో మహిళ లకు కుట్టు మిషన్ శిక్షణ పూర్తయిన వారికి ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ జరిగింది. మహిళ లను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు తెలిపారు.వారి నిర్వహణలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్న ట్లు తెలిపారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి వారితో గ్రూపు ఫొటో దిగారు.

### లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలి..

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పెద్దకోడెపాక గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను స్వయంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్‌ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించి సర్వే జరుగుతున్న విషయం ముందస్తు సమాచారం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడున్న ఎంపీడీవో ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం ఎందుకు ఇవ్వలేదని అడగ్గా, పొంతన లేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. వెంటనే హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి ఎంపీడీవో పని తీరు సరిగా లేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ అభిమానులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**నల్లబెల్లి, నేటిధాత్రి :**
మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ జన్ను ప్రభాకర్ గుండెపోటుతో ఇటీవల మరణించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రకాడ సానుభూతి తెలియజేశారు యూత్ అధ్యక్షుడు మర్రిరాజు, అఖిల్, సురేష్, సాల్మన్, ఏలియా, కిషోర్, సిద్ధు, సుమన్, హరీష్, పవన్, పోశాలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన కలెక్టర్

**మంగపేట, నేటిధాత్రి :**
మంగపేట మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ ని ములుగు జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించి వివరాలను 'వృత్తి' స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి తెలుసుకున్నారు. అదేవిధంగా నిర్మాణంలో గల మంగపేట బస్టాండ్ ని సందర్శించి బస్టాండ్ నిర్మాణం త్వరితగతులు పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తాసిల్దార్ శ్రీ టి రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ చేరాలు మరియు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

## టీడీపీ 14వ డివిజన్ అధ్యక్షుడు పాశికంటి రమేష్



**నేటిధాత్రి, వరంగల్ :**
తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన టిడిపి వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాశికంటి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పాషికంటి రమేష్ తోపాటు టిడిపి నాయకులు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాశికంటి రమేష్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించడంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి రాజకీయ అవకాశాలు లభించాయన్నారు. నేడు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న ఎంతోమంది నాయకులకు రాజకీయ జన్మనిచ్చింది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తుతం పాలకులు కొనసాగిస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో టిడిపికి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. ఎన్టీ రామారావు పేరు మీద 25 సంవత్సరాల క్రితం వెలసిన ఎన్టీఆర్ నగర్ కాలనీకి నాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాల సహకరించిన విషయాన్ని గ్రామ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వద్నాల నరేందర్ బీసీ సెల్ సీనియర్ నాయకుడు ముంద్రాతి శరత్ బాబు, సీనియర్ నాయకుడు లాసాని నరసింగరావు, స్థానిక నాయకులు కొత్తపల్లి యాదగిరి, అడుప మహేష్, బొల్లం నరేష్ కర్రు రాజేందర్, ఎల్లంశెట్టి వీరస్వామి, బొల్లం భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానంతోనే కరువు దూరం

- బనకచర్ల ద్వారా గోదావరి నీటిని తరలిస్తా
- ఎపికి పోలవరం ప్రాజెక్ట్ జీవనాడి
- ఎన్టీఆర్ రాజకీయంగా చరిత్ర సృష్టించారు
- మైదుకూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



**కడప,నేటిధాత్రి:**
నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మీసం తిప్పేలా చేస్తామని అన్నారు. బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవితాశయమని ఉద్ఘాటించారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకు గోదావరి నీరు తీసుకువస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ÷ూను కూడా రాయలసీమ బిడ్డనే అని గుర్తుచేశారు. నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని తెలిపారు. కడప స్టీల్ఎ÷-లాంట్ కూడా పూర్తి చేస్తామన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిచేసి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ నెల చివర్లోనే వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని అన్నారు. గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు అని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించారు. 'ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్' అని చంద్రబాబు కొనియాడారు. 'ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి



- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
- స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్

**గుంటూరు,నేటిధాత్రి:**
స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం




**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.

024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొంది స్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది. బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది. పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్ధిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్ధిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్ధిదారుల వద్ద ఇప్పుడు స్వామిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం
- మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్
- ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ - సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.

# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

**సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సెమికండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమికండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడను న్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించ నుంది. రాష్ట్రఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమికండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమికండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సెమికండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమికండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

# అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే చూస్తున్నట్లుందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అందరికి పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగ నామాలు పెడుతున్నడని మండిపడ్డారు.
ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదని.. చివరి హామీ చేయూతకు దిక్కు లేదని హరీశ్‌రావు విమర్శించారు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి అని.. అన్నింట్లో కోతల విధింపే అని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లుగా.. జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నారని అన్నారు. పాపం రేవంత్ రెడ్డిది అయితే.. శాపం అధికారులకా అని ప్రశ్నించారు.

**ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి.. హరీశ్‌రావు డిమాండ్**

వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు.
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.

**ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు.. రేవంత్ అబద్ధాలను నమ్మరు :హరీశ్‌రావు**

తెలంగాణలో అన్ని హామీలు అమలు చేశామని.. ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలకు మహారాష్ట్రలో తన్నారని.. ఇప్పుడు అవే అబద్ధాలను ఢిల్లీలో చెబుతున్నాడని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి నుంచి చివరి గ్యారంటీ చేయూత దాకా అన్నింటినీ ఎగ్గొట్టాడని అన్నారు. అన్ని హామీలను ఎగబెట్టి, తూతూమంత్రంగా అర గ్యారంటీ మాత్రమే అమలు చేసి అన్నీ చేసేశా అంటే ఎలా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

- మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం
- దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గార్డెన్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# ఢిల్లీలోని అద్దెవారికి తాగునీరు, విద్యుత్ ఉచితం : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో ఎన్నికల హామీ ప్రకటించారు. ఢిల్లీలో నివసించే అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'మేం ఢిల్లీ నివాసితులకు ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీరు అందించాం. అయితే అద్దెదారులకు ఈ ప్రయోజనాలు లభించకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వం ఏర్పడితే, అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, తాగు నీరు అందించే వ్యవస్థను ప్రవేశపెడతాం' అని అన్నారు. కాగా, ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది అద్దెదారులు పూర్వాంచల్‌కు చెందినవారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. వారిలో చాలా మంది చాలా పేదవారని చెప్పారు. వారు ఎలాంటి సబ్సిడీలు పొందలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిని పరిష్కరించడానికి తాము ప్రయత్నిస్తామని కేజ్రీవాల్ తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఢిల్లీలోని ఇంటి అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. అయితే ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావాలని ఆప్ ఆశిస్తున్నది.

# వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు మంద శ్యామ్ పుట్టిన రోజు వేడుకలు



**హన్మకొండ, నేటిధాత్రి:**
వర్ధన్నపేట నియోజకవర్గం ఐయినవోలు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులైన మంద శ్యామ్ పుట్టినరోజు వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఐయినవోలు దేవాలయంలో మల్లన్న మరియు అమ్మవారి ఆశీస్సులు తీసుకొవడం జరిగింది. అనంతరం ఐనవోలు మండల కేంద్రంలో మంద శ్యామ్ పుట్టినరోజు వేడుకలు మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగందుల రాజేష్ రెడ్డి పాల్గొని కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎస్ మార్కెట్ వైస్ ఛైర్మెన్ చందర్ రావు, మల్లికార్జున దేవస్థానం మాజీ చైర్మన్ బుజ్జ గోపాల్ రావు, ఐనవోలు మండల మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఐనవోలు మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్ మరియు మండలం లోని ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

### ఆర్జీ కర్ హత్యచార కేసులో సంజయ్‌రాజ్‌ను
# దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు



**కోల్‌కతా,నేటిధాత్రి:**
దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కేసులో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. శిక్షలను సోమవారం ఖరారు చేస్తామని తెలిపారు. కాగా, గత ఏడాది ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్‌పై హత్యాచార సంఘటన జరిగింది. సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఆగస్టు 10న అతడ్ని అరెస్ట్ చేశారు. కలకతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన ఈ కేసులో 120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని కోర్టులో వాదించింది. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. దీంతో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేస్తామని కోర్టు వెల్లడించింది.

# ఘనంగా మాజీ సీఎం ఎన్టీఆర్ 29వ వర్ధంతి

## టీడీపీ జిల్లా నాయకుడు ఆర్ పి గణేష్



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదలకు ఆహార భద్రత కల్పించి,పక్క ఆవాసం కల్పించడం లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన పేదల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహానుభావుడు ఎన్టీఆర్ అని టిడిపి జిల్లా నాయకులు రాజ్ పురోహిత్ గణేష్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవలందించడని కొనియాడారు. అంతేకాక సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాడని అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా యువతకు రాజకీయాలను నేర్పి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహానుభావుడు వ ఎన్టీఆర్ ఒక్కడేనని పేర్కొన్నారు. అలాగే తెలుగు జాతి గౌరవాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేసి దేశంలో తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహానుభావుడు అన్నారు. అంతేకాక పేదలకు ఒక్క రూపాయలకే కిలో బియ్యం, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించి అందించి పేదల జీవితాల్లో మెరుగులు నింపడం జరిగిందని కొనియాడారు. అలాంటి మహానుభావుడిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏనాడు మర్చిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు ఎస్ బాబురావు, దండుగుల అశోక్, టిడిపి ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ ఖాతాలను ఉద్యోగులే బదిలీ చేసుకోవచ్చు!

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఉద్యోగి ఒక సంస్థ నుంచి మరో సంస్థకు మారినప్పుడు ఉద్యోగుల భవిష్య నిధి అకౌంట్ ను కొత్త యాజమాన్యానికి మార్చుకోవడం ఇకపై మరింత సులభం కానుంది. ఈ ఖాతాలపై ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్ క్రెయిమ్స్ కోసం పాత, కొత్త యాజమా న్యాల మధ్య తిరగాల్సిన అవసరం ఇక నుంచి ఉండ దు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ప్రకటించిన సంస్క రణల ప్రకారం..ఉద్యోగులు తమంతట తావే కొత్త యాజమాన్యానికి తమ ఈపీఎఫ్ అకౌంట్ ను బదిలీ చేసుకోవచ్చు. ఉద్యోగాలు మారేవారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈపీఎఫ్ అకౌంట్స్ ట్రాన్స్ ఫర్ చేసుకునేందుకు ఛాన్స్ కల్పించేందుకు ఈపీఎఫ్ఓ ఈ చర్యలు తీసుకుంది. దీంతో పీఎఫ్ ట్రాన్స్ ఫర్ ప్రాసెస్ మరింత మెరుగు పడుతుందని, జాప్యాలు తగ్గుతాయని ఈపీఎఫ్ఓ తెలిపింది. ఈపీఎఫ్ఓ పోర్టల్ ద్వారా మెంబర్స్ తమ పీఎఫ్ అకౌంట్స్ ట్రాన్స్ ఫర్ చేసుకోవచ్చు. యాజమాన్యాలపై ఆధారపడాల్సిన అవసరం ఇక నుంచి తగ్గుతుంది.

# పొనూర్ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పొనూర్ గ్రామంలోని సెకండరీ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత (పిడి ఎస్ యు) జిల్లా అధ్యక్షుడు సికిందర్ శనివారం రోజున ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ ఆపరేటర్ సింధూరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సికిందర్ మాట్లాడుతూ పొనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వేలాల,పొనూర్,శివ్వారం గ్రామాల నుండి విద్యార్థులు చదువుకుంటున్నారు.కానీ ఈ పాఠశాలలో 6వ తరగతి గదిలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆరుబయట కూర్చుని చదువుకోవడం జరుగుతుందని,విద్యార్థులు అనుక్షణం భయానికి గురి అయ్యే పరిస్థితి ఉన్నదనీ,విద్యార్థులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది కాబట్టి,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆరవ తరగతి గది నిర్మించాలని,పాఠశాలలోని సమస్యలు



పరిష్కరించాలని పిడిఎస్ యు విద్యార్థి సంఘం తరపున కోరడం జరిగిందని తెలిపారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ను ముక్తకంఠంతో వ్యతిరేకించండి

- కార్పొరేషన్ వద్దు.. పల్లె ప్రాంతాలే ముద్దు
- ఏజెన్సీ ప్రాంతాలతో కార్పొరేషన్ ఏర్పాటు సరికాదు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటును సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని గిరిజన జేఏసీ నాయకులు ఆ ప్రాంత ప్రజలను కోరారు. శనివారం సుజాతనగర్ మండల కేంద్రంలో జరిగిన కార్పొరేషన్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రచారానికి చిట్టిరామవరం తండా జేఏసీ బృందంతో మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. పల్లె ప్రాంతాలను కార్పొరేషన్లో కలిపితే ఉపాధి హామీ పథకాన్ని కోల్పోతారని చెప్పారు. తద్వారా ఉపాధి హామీ పథకంతో అనుసంధానమై ఉన్న ఎన్నో సబ్సిడీ పథకాలను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా అధిక పన్నుల భారంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గతంలోనే రామవరం ఏజెన్సీ ప్రాంతాన్ని మున్సిపాలిటీలో కలపడం వల్ల ఏజెన్సీ చట్టాలు అమలు కాక హక్కులు, సంక్షేమ పథకాలు కోల్పోయామని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, కేంద్ర ప్రభుత్వ చట్టాలు అమలు కాక ఇబ్బందులు పడ్డామని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా తమను కలిపి తమ ప్రాంతాన్ని అభివృద్ధి కాకుండా చేశారని మండిపడ్డారు. ఆ తప్పును సుజాతనగర్ పరిధిలోని ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు చేయకూడదని సూచించారు. ముక్తకంఠంతో కార్పొరేషన్ ను వ్యతిరేకించి ఈనెల 20న జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జేఏసీ నాయకులు పూర్ణచందర్ నాయక్,రాజ్ కుమార్ నాయక్, మాజీ కౌన్సిలర్ గోబ్రియా నాయక్, , వీర్ల రమేష్, కోరబోయిన భాస్కర్ నాయక్, సీతయ్య నాయక్, వాసు నాయక్,రమేష్ నాయక్,నాగేశ్వర్రావు, బచ్చలకూర శ్రీను, చింతల శ్రీను, కున్సోత్ ధర్మ, కటారాల తిరుపతి, నర్రా శివరామకృష్ణ, కున్సోత్ షణ్ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

**మంథని, నేటిధాత్రి :**
అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటున్న ఈ సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె



ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన ఉడుత శివ మంథని పట్టణంలోని 13 వ వార్డు లో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఉడుత శివ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ఫిబ్రవరి 6, 7 ,8 ,9 తేదీలలో కొత్తగూడెం బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
హనుమాన్ బస్తీలో జరగబోయే గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ 10%ఫ్ర% మాస్టర్స్ స్టేట్ లెవెల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్‌లో భాగంగా గౌరవనీయులు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ చేతుల మీదుగా జనవరి 18వ తేదీన బ్రోచర్ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అట్టహాసంగా టోర్నమెంట్స్ నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని, టోర్నమెంట్స్ ఆర్గనైజర్స్ ని అభినందించారు.
ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే సావిత్రి, ట్రెజరర్ కే రమేష్ ,ఒలంపిక్



అసోసియేషన్ సెక్ర టరీ రాసపెల్లి రాజేంద్రప్రసాద్ , సాగర్ డిజిటల్ ప్రొప్రైటర్ శ్రీమతి శ్రీలక్ష్మి మరియు భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు 1.%జు%. రాజరాజకుమార్. 2.%టా%. శ్రీనివాస్. 3. హుస్సేన్. 4. సుధాకర్. 5. అస్లం. మరియు కొత్తగూడెం బ్యాడ్మింటన్ క్లబ్ సీఈవో శ్రీ విక్రమ్ జయ సింహ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని



మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డు మంజూరులో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడానికి గాను 10796 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన మరియు కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# రవిని పరామర్శించిన బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబెర్ సంగి రవి యొక్క తండ్రి సంగి రత్నం అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సంగి రవి కుటుంబ సభ్యులను పరమర్శించి దైర్యం చెప్పి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య



బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ దూడపాక సుమన్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు మారేపెల్లి బిక్షపతి మండల్ ప్రెసిడెంట్ సంగి రవివర్మ ప్రశాంత్ శ్రీనాద్ కుటుంబ సభ్యులు విద్య వంతులు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత మృతి

**డెస్క్, నేటిధాత్రి :**
తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు పోలీసుల కాల్పుల్లో మృతిచెందారు. ఛత్తీస్‌గఢ్‌లో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయన మృతిచెందినట్లు మావోయిస్టు పార్టీ ఓ లేఖను విడుదల చేసింది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దామోదర్‌తో పాటు మరో 17 మంది మరణించారు.
దామోదర్ స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. దాదాపు 30 ఏళ్లుగా ఆయన మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఆయన పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. ఆయనపై ఛత్తీస్‌గఢ్‌లో50 లక్షల రివార్డు కూడా ఉంది. తెలంగాణలోనూ 25లక్షల రివార్డు ఉంది. ఆరు నెలల క్రితమే ఆయన మావోయిస్టు పార్టీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. మావోయిస్టు యాక్షన్ టీమ్‌లకు ఆయన ఇన్‌చార్జిగానూ ఉన్నారు.

# బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్‌టీఆర్‌దే

- అణగారిన వర్గాలు కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాలే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, నేటిధాత్రి :**
ఆనాడు పటేల్ పట్వారీ దొర బాంచెన్ అనే పరిస్థితుల నుంచి బీసీలకు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీ రామారావు వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని, అలాంటి మహనీయుల విగ్రహాల వెనుక దాగి ఉన్న చరిత్రను తెలియజేయాలనే ఆలోచనతో మంథనిలో విగ్రహాలు ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఆనాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు నేలవంక కింద చూసి నడిచే వారని కనీసం పెద్దవాళ్లను తల ఎత్తి చూసేవారు కాదన్నారు. అలాంటి పరిస్థితులను మార్చిన చరిత్ర ఎన్‌టీఆర్‌దేనని అన్నారు. ఈనాడు బీసీలు రాజకీయంగా ఇంత ఎత్తు ఎదిగారంటే అందుకు ఎన్‌టీ రామారావు కారణమన్నారు. ఎన్‌టీఆర్ రాకముందు కాంగ్రెస పార్టీ తమ చెక్కు చేతల్లో ఉండే వాళ్లను మాత్రమే రాజకీయంగా వాడుకునే వారని, ఎస్సీల్లో రిజర్వేషన్‌లు ఉన్నా స్వతంత్ర ఆలోచన శక్తి ఉండేది కాదన్నారు. ఈ క్రమంలో ఎన్‌టీఆర్ ఎస్సీలను ముందుకు తీసుకువచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



తర్వాతనే మనం ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. బీసీలు ఎస్సీలు ఎస్టీ మైనార్టీలు ఇప్పటికైనా కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ మొరం మట్టి దందా

## - ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎస్. ఆర్. ఎస్. పి. అధికారులు

**నేటిధాత్రి, దేశాయ్ పేట/ వరంగల్ :**
పట్టణాల సుందరీ కరణలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకమే స్మార్ట్ సిటీ కార్యక్రమం. ఇలాంటి కార్యక్రమంలో అత్యంత సుందరంగా ఆహ్లాదకరంగా ఉండాల్సిన చోటు అది. కానీ ఇప్పుడు కొంతమంది అక్రమ వ్యాపారాలకు నిలయంగా మారింది. ఇప్పటికే సిటీ లో ఉన్న మట్టి మాఫియా కెనాల్ బంకింగ్ మట్టిని అక్రమంగా తరలించుకుపోగా మిగిలిన ప్రదేశాన్ని కొందరు కేటుగాళ్ళు తమ స్వార్థ వ్యాపార ప్రయోజనాల కోసం ఆ స్థలాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చి పురాతన భవన శిథిలాలను డంపింగ్ చేస్తూ తమ స్వార్థానికి అడ్డగా మార్చుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే హాసన్ పర్తి చింతగట్టునుండి ఆటోనగర్ మీదుగా బ్యాంక్ కాలనీ లక్ష్మీ టౌన్షిప్పక్కన దేశాయిపేట వరకు వచ్చేలా గత ప్రభుత్వం ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నిర్మించింది. ఇందులో నుండి ప్రవహించే నీరు వేసవిలో పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేలా ఉపయోగించాలన్నది అప్పటి ప్రభుత్వ లక్ష్యం. అలాంటి ప్రదేశంలో నిత్యం పాదచారులు ఉదయం పూట,



సాయంకాలం వాకింగ్ చేయడానికి, పిల్లలు సరదాగా కాలక్షేపంగా ఆటలు ఆడుకోవడానికి సర్వాంగ సుందరంగా చేయాలని అప్పటి కలెక్టర్ ఆ ప్రాంతాన్ని స్మార్ట్ సిటీ ప్రోగ్రాంలో పెట్టాలని భావించింది. అయితే ఆ ప్రాంతాన్ని కొందరు అక్రమార్కులు ఇరిగేషన్ అధికారుల అండదండలతో ఆ ప్రాంతాన్ని డంపింగ్ యార్డులా ఆక్రమించి తమ వ్యాపార అవసరాలు తీర్చే యార్డుల మార్చారు. వరంగల్ బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో శిథిలమైన భవనాలను కూల్చేందుకు కాంట్రాక్టులు తీసుకుంటున్న ఈ మాఫియా గ్యాంగ్ గతం లో కేనాల్ని పట్టుగా ఉండేందుకు పోసిన బ్యాంకింగ్ మట్టిని సైతం అక్రమంగా తరలించి అమ్ముకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే మాఫియా ప్రస్తుతం ఇరిగేషన్ శాఖలో ఉన్న పెద్ద తలల అండదండతో ఆ ప్రాంతాన్ని డంపింగ్ యార్డుల మార్చుతున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక జిహెచ్ఎంసి కమిషనర్ మరియు నీటిపారుదల శాఖ అధికారులు చొరవ తీసుకొని అక్రమార్కుల చేతుల్లో కబ్జా అవుతున్న ఈ ప్రాంతాన్ని స్వాధీనం తీసుకొని ప్రజాప్రయోజనాలకు ఉపయోగించే విధంగా సుందరీకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఇటుకూరు బుచ్చయ్య ఏకగ్రీవ ఎన్నిక

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన ఇటుకూరి బుచ్చయ్య శెట్టి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీశైలం మల్లికార్జున స్వామి నిత్య అన్నదాన సత్రం చైర్మన్ మీడి దొడ్డి శ్యాంసుందర్ జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య ఎన్నికను అధికారికంగా ప్రకటించారు ట్రెజరర్ రమేష్ అడిషనల్ జనరల్ సెక్రెటరీగా కురు మూర్తి స్వామి దేవస్థానం డైరెక్టర్ బాధ%శీ% వెంకటేష్ ను నియమించారు .ఈసందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వనపర్తి జిల్లా ఆర్యవైశ్యులకు సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు .సెక్రెటరీ బాదం వెంకటేష్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి ఆర్యవైశ్యులకు మంచి గుర్తింపు ఉందని అదేవిధంగా త్వరలో జరగబోయే రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో శ్రీశైలం మల్లికార్జున ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం చైర్మన్ మీడి డిదొడ్డి శ్యాంసుందర్ రాష్ట్ర అధ్యక్షునిగా పోటీ చేస్తున్నారని అన్నారు శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ఈసీ మెంబర్ వనపర్తి ఇటుకూరి వీరయ్య గుప్తను ఆర్యవైశ్యులకు చేసిన సేవలను బాదం కొనియాడారు ఈ ఆయనను అభినందించారు గ్రామాలలో మండలాల్లో ఆర్యవైశ్య లను బలోపేతం చేయాలని రాజకీయ %శీ%గ ఎదగాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను నియమించినందుకు అదేవిధంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు .జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బుచ్చయ్య బంధువులకు మిత్రులకు ఒక న్యాయం ఇతర ఆర్యవైశ్యులకు ఒక న్యాయం చేయకూడదని ఏమైనా ఆర్యవైశ్యులకు సమస్యలు వస్తే చట్టబద్ధంగా అందరి అభిప్రాయల సేకరించి పరిష్కారం చేయాలని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. పదవులు రాజకీయం డబ్బులు ఆస్తులు అంతస్తులు శాశ్వతం కాదని విలువలు ముఖ్యమని బాదం అన్నారు .ఈ సందర్భంగా తనకు అప్పగించిన బాధ్యతను జిల్లా రాష్ట్ర జిల్లా ఆర్యవైశ్యుల సహకారం తీసుకొని వనపర్తి జిల్లా ఆర్యవైశ్యులకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మాజీ రాజకీయ కార్యదర్శి శ్రీశైలం మల్లికార్జున నిత్యాన్నదాన సత్రం డైరెక్టర్ కలకొండ రమేష్ చంద్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ ఎల్ ఎన్ రమేష్ మారం బాలీ శ్వరయ్య గోనూర్ వెంకటయ్య పూరి సురేష్ శెట్టి కేకే కృష్ణమూర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కల్వ రాజయ్య దాచ లక్ష్మీనారాయణ దాచ శివకుమార్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్ న్యాయవాది కోట్ర రామకృష్ణ లగిశెట్టి రమేష్ గుడెల్లి అశోక్ పూరి బాలరాజ్



కట్టసుబ్బయ్య బానూరు నాగేంద్రం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ యువజన సంఘం నాయకులు కొండ కిషోర్ కొండ మహేష్ కల్వ భూపేష్ కుమార్ శెట్టి లారీ వేణుగోపాల్ వీరయ్య పెబ్బేర్ ఆర్యవైశ్యులు సంబు జయప్రకాశ్ శెట్టి మార్లబీడు శ్రీనివాసులు వనపర్తి పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు .మాజీ జిల్లా అధ్యక్షులు కల్వ రాజయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు ఆకుతోట దేవారాజు మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు వనపర్తి జిల్లా ఆర్యవైశ్యుల సహకారం వనపర్తి టౌన్ ఆర్యవైశ్య సంఘం యువజన సంగం మహిళా సంఘాల అనుబంధల సహకారంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గతప్రభుత్వం నుండి ఆర్యవైశ్య సంఘానికి పాత గంజిలో విలువైన స్థలం ఇప్పించినందుకు అదేవిధంగా వనపర్తి విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఎంపీ ఈటెల రాజేందర్‌ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, నేటిధాత్రి :**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45లోని ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టిఎస్ఐఐసి కీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం అక్కడికి వస్తానని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించాలి



**కొడిమ్యాల, (నేటిధాత్రి) :**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల జారీకై సర్వే యందు కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి, అప్పరావుపేట్,కొడిమ్యాల, గ్రామాల్లో రైతు భరోసా కి సంబదించిన వ్యవసాయేతర భూములను, సర్వే చేయుచున్న ఎం ఏ ఓ టీం, రెవెన్యూ టీం ల వద్దకు, రెవెన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల ఆకస్మికంగా వచ్చి పరిశీలించారు. ఇందులో భాగంగా ఇటుకల బట్టీలు గాని, అక్రమ వ్యవసాయేతర భూములను, గుట్టలు-చెట్లతో ఉన్న పట్టభూములను, గోదాం లను గుర్తించి అట్టి భూములకు, రైతుభరోస రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలియజేసినారు.కొడిమ్యాల గ్రామం లో రేషన్ కార్డు సర్వే ను, గ్రామ కార్యదర్శులను పూర్తి పారదర్శకంగా చేయాలని తెలిపినారు. రేషన్ కార్డు సర్వే సజావుగా చేసి దారిద్ర్య రేఖ దిగువన ఉండి సంవత్సరాదాయం లక్షన్నర కి మించరాదని, కార్లు, ఆర్ సి సి బంగ్లా లేని వారిని గుర్తించి నిరుపేద కుటుంబంలకు కార్డులు వచ్చేలా చేయుటకు ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి, నాయబ్ తహశీల్దార్, గిర్దవర్, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# పల్లెల విధ్వంసంలో బాగమే పట్టణీకరణ

## యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**నర్సంపేట, నేటిధాత్రి :**
కొంతమంది కార్పోరేట్ సంపన్న, కాంట్రాక్టువర్గాల ప్రయోజనాల కోసమే పల్లెలను విధ్వంసంచేసి పట్టణీకరణలో బాగంగా మున్సి పాలిటీలలో గ్రామాల విలీనం అని ఇది భవిష్యత్ తరాలకు ఎంతో నష్టం కలిగిస్తుందని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆరోపించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీ లను కార్పోరేషన్‌లలో, గ్రామాలను మున్సిపాలిటీ లలో కలుపుతూ నిర్ణయం చేయడం, ఆ నిర్ణయం కూడా ప్రజా అభిప్రాయం నకు దోహదం చేసే విదంగా గ్రామ, వార్డు సభలను నిర్వహించకుండా ఏకపక్షంగా నియంతృత్వ పద్దతుల్లో నిర్ణయం చేయటం దుర్మార్గం అయిన చర్యఅని అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీతో పాటు రాష్ట్రంలో అనేక కార్పోరేషన్లు,మున్సిపాలిటీలు కనీస సౌకర్యాలు అందకుండా దుర్భర జీవితాలను లక్షలాది మంది ప్రజలు అనుభవిస్తుంటే వాటికి శాశ్వత పరిష్కారం చూపకుండా పట్టణీకరణ కు తెగబడటం ప్రజా ప్రయోజనాల కన్నా కార్పోరేట్,కాంట్రాక్టు,రియల్ ఎస్టేట్ మాఫియా,సంపన్న వర్గాల ప్రయోజనాలే ప్రదానంగా కనిపిస్తున్నాయే తప్ప గ్రామ సీమల, రైతు కూలీల,సామాన్య, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను రాజకీయాలు వ్యాపారం చేసే కాంట్రాక్టర్లకు, పేటి బూర్జువా బ్యూరోక్రసీకి కనిపించటం లేదని పేర్కొన్నారు.తమ స్వంత ప్రయోజనం కోసం దోపిడీ రాజకీయ నాయకులు చేసే ప్రతిపాదనలను ప్రభుత్వ యంత్రాంగం మక్కి కి మక్కిగా అమలు చేయాల్సిన అవసరం లేదని దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం రాజకీయ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదని అన్నారు. పరిపాలన వ్యవస్థపై స్వతంత్ర విధానం అవలంబించని ఈ ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ద్రోహులుగా మారి ప్రజాస్వామిక వ్యవస్థ విధ్వంసం లో భాగస్వాములు కావడమే అని అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీలో కలిపిన ఏ ఒక్క గ్రామం మున్సిపాలిటీలో కలుపటం సరైంది కాదని, ఇప్పటికే పట్టణాల్లో గ్రామీణ ఉపాధి పనులు లేక పట్టణాల్లో ఉన్న లక్షలాది మంది ప్రజలు ఎలాంటి ఉపాధి లేకుండా ఆర్థిక అసమానతలకు గురైతున్న తీరు ఆందోళనలు కలిగిస్తున్నాయి. అది సరి పోదు అన్నట్లు అనేక గ్రామాలను విధ్వంసం చేసి పట్టణీకరణ చేయడం వలన పర్యావరణం దెబ్బ తిని, అనేక అసమానతలు, ఆర్థిక దోపిడీ పెరుగుతుంది అని, గ్రామంపై ఉన్న స్వతంత్రత ఉనికి దెబ్బ తింటుంది అని, వ్యవసాయం భూములు దెబ్బతిని బీడుగా మార్చి రియల్ ఎస్టేట్ దందా పెరుగుతుంది అని అన్నారు.పట్టణాల్లో వ్యాపార వాణిజ్య వర్గం పై విధించే పన్నులు, ట్యాక్సీలు అన్ని పేద ప్రజలపై మోప పడుతాయి అని హెచ్చరించారు.రాజుపేట లాంటి గిరిజన గ్రామం 1/70 యాక్ట్ ను కోల్పోయి గిరిజన ప్రజలు తమ హక్కులను కోల్పోయి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతారని కొంత మంది వ్యాపారులు, వాణిజ్య వేత్తలు, కాంట్రాక్టర్లకు మినహాయిస్తే వేలాది ప్రజల ప్రయోజనాలను విధ్వంసం కాపాడుతాయి అని, మాదన్న పేట లాంటి పెద్ద చెరువు, దాని కింద సాగు అవుతున్న వేలాది ఎకరాల పంట పొలాలు దెబ్బ తింటాయిని, అనేక పోరాటాల ఫలితంగా సాధించిన మాదన్న పేట మత్స్య సోసైటి స్వయం ప్రతిపత్తి కోల్పోయే ప్రమాదం ఉంటుంది అని గ్రామాలను మున్సిపాలిటీ లో కలుపొద్దని మాదన్న పేట అఖిలపక్ష కమిటీ స్థానిక యం యల్ ఎ గారిని కలిసి మొమోరాండం ఇస్తే గ్రామ ప్రజలకు ఇష్టం లేని పని చేయనని మాట ఇచ్చి అసెంబ్లీ మాట మాత్రం మాట్లాడకుండా సైలెంట్ గా ఆమోదం తెలుపడం ఎవరి ప్రయోజనాల కోసం అని అన్నారు.ఇప్పటికైనా నర్సంపేట మున్సిపాలిటీలో కలుపు తూ మాదన్న పేట, నాగుర్లపల్లె, పర్శనాయక్ తండ, మహేశ్వరం, రాజపల్లె, రాజు పేట ఇతర గ్రామాల గెజిట్ ను రద్దు చేయాలని, దీనిపై ఎన్నికలు రాగానే ప్రజల దగ్గర కు వచ్చి ఓట్లు అడిగే కాంగ్రెస్,బి ఆర్ యస్, బిజెపి నాయకులు స్పందించాలని, ఈ విలీన ప్రక్రియ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రకటించారు.

# పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ నాయకులు

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం బస్వరాజపల్లి గ్రామంలో సింగం సుమన్ కావ్య దంపతుల కుమారుడు రుద్రాన్ష మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిరిని ఆశీర్వాదంచిన కాంగ్రెస్ నాయకులు గణపురం మాజీ వైస్ ఎమ్ పి పి చింతకుంట్ల శ్రీనివాస్ గణపురం మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ బస్వరాజపల్లి మాజీ ఎమ్ పి టి సి జంగిలి సుధాకర్ కాపుసంగం




వైస్ ప్రెసిడెంట్ సైండ్ల రవి సింగం కొమురయ్య సంపత్ రాజేందర్ రాజు వెంకటేష్ గండు రాము తదితరులు పాల్గున్నారు.

# యంగ్ ఇండియా కే బోల్ పోస్టర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐ వై సి. జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
దేశవ్యాప్తంగా యువతి యువతను మేలు కొల్పి, పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకలనూ తయారు చేయడమే " యంగ్ ఇండియా కే బోల్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తో కలసి యంగ్ ఇండియా కే బోల్ సీజన్ - 5 కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ఉన్న యువతను పేద ప్రజల పక్షాన పోరాటంలో చేయడంలో భాగంగా యంగ్ ఇండియా కే సీజన్ - 5ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో యువత ముందు వరుసలో ఉండాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, యంగ్ ఇండియా కే బోల్ ఎన్ రోల్మెంట్ కార్యక్రమం ఈ నెల 30 వరకు పొడిగించారని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే యువతి యువకులు గూగుల్ లో లింక్ అందుబాటులో ఉందని, అందులో వివరాలను పొందుపరిచే భాగస్వాములు కావచ్చన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఇందులో గెలిచిన వారికీ ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి, చైతన్య, రవి, గుండాల మండల ప్రెసిడెంట్ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్, పవన్, సుజాతనగర్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ శివ, ఇల్లందు ఏఎంసి చైర్మన్, గుండాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు 'సరస్వతి' విద్యార్థి

**రామడుగు, నేటిధాత్రి :**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామం లోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో డిసెంబర్ 24న జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా అక్షిత్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయిక్రిష్ణ, తదితరులు అభినందించారు.



# స్వర్గీయ ఎన్.టి.రామారావు 29వ వర్ధంతి వేడుకలు

**నేటిధాత్రి, ఖమ్మం జిల్లా :**
ఖమ్మం నగరంలోని ఇంద్రనగర్ సెంటర్లో మైసమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, తెలుగుదేశం అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు విశేషంగా పాల్గొన్నారు. ఇక్కడ అన్నదాన శిబిరం దగ్గరికి వివిధ పార్టీల నాయకులు హాజరై అన్నగారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలుగు దేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, పార్టీ జిల్లా నాయకులు వనమా వాసు, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండ బాల కరుణాకర్‌లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గడిపుడి వెంకటేశ్వర్లు,



రాయల్ కోటీశ్వర రావు, నాగార్జున శ్రీనివాస్, మళ్ళంపాటి అప్పారావు, వడ్డే విజయ్, గుడిపూడి నాగేశ్వరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, సిహెచ్ రాజేశ్వరి, కమతం సురేష్, మల్లెమ్మాటి లహరిన్, నల్లమోతు సత్యనారాయణ, పద్మ నాబుల నారాయణ రావు దొడ్డ కృష్ణారావు, తూము రాధాకృష్ణ, రాయల రమేష్, జట్ల శ్రీను, చావా రామారావు, చావా అజయ్ వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉద్రిక్తత

## ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారి సునీత

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది... శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ను ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవడానికి దేవాదాయశాఖ అధికారులు వస్తున్నారన్న సమాచారం మేరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు భారీగా వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.. రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషన్ ఆదేశాల మేరకు ఆలయానికి చేరుకున్న దేవాదాయశాఖ అధికారులను బీఆరెస్ నాయకులు గుడి ప్రాంగణంలో అడ్డుకున్నారు.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఫైల్స్ పట్టుకొని ఎలా వస్తారని అధికారులను ప్రశ్నించారు... జిల్లాలో ఎన్నో దేవాలయాలు ఉండగా వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎండో మెంట్ పరిధిలో తీసుకు రావడంలో ఆంతర్యం ఏమిటని వాగ్వాదానికి దిగారు.. రాజకీయ కక్ష్యలో భాగంగానే అధికారులు ఆలయానికి వచ్చారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రెడ్డి ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తో పాటు నాయకులు వారిని అడ్డుకోవడం తో చేసేదేమీ లేక వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని బయటకు వెళ్లిపోయిన దేవాదాశాఖ అధికారులు ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారిని సునీత మాట్లాడుతూ. ఈ దేవాలయం ప్రభుత్వ స్థలంలో నిర్మించడమే కాకుండా డిఎంఎఫ్ టి నిధులు ఈ దేవాలయ నిర్మాణానికి ఉపయోగించారు దేవదాయ శాఖ అధికారి సునీత తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇది దేవాదాయ శాఖ పరిధిలోని తీసుకురావాలని మా కమిషనర్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చామని అన్నారు. ఇక్కడికి రాగానే ఈ దేవాలయ నిర్వాహకులు మమ్మల్ని లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారని ఆమె తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ఈ దేవాలయం ప్రజల సౌకర్యార్థం ప్రజలపై భగవంతుడి ఆశీస్సులు ఉండాలనీ దేవాలయం నిర్మిస్తే నేను ఓడి పోయినంక ఒక రాజకీయ కక్షతో ఈ దేవాలయం విషయంలో కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఈ దేవాలయంలో ఇంకా కొన్ని నిర్మాణ పనులు కొరకు మెటీరియల్ వచ్చి ఉందని నిర్మాణం పూర్తి అయ్యాక దేవాదాయ శాఖలో కి ఇవ్వడానికి నాకు అభ్యంతరం ఏమీ లేదని అన్నారు. భూపాలపల్లి లో కొన్ని ఏళ్ల కింద కట్టిన దేవాలయాలు ఉండ గా ఒక సంవత్సరం క్రితం కట్టిన ఈ దేవాలయాన్ని అధికారులు దేవాదాయ శాఖ లోకి తీసుకోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.



# లారీల సమ్మెకు మద్దతూగా తీన్మార్ మల్లన్న టీం

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం కాకతీయ లారీ అసోసియేషన్ వారి సమస్యల పరి ష్కారానికి నిరవధిక సమ్మె వంటావార్పు కార్యక్రమానికి తీన్మార్ మల్లన్న టీం భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ టీం సభ్యులు మద్దతి ఇవ్వడం జరిగింది. భూపాలపల్లి జిల్లా గణపురం కాకతీయ లారీ అసోసియేషన్ గత తొమ్మిది రోజులుగా రిలే నిరవధిక సమ్మెలో నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి కూల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ వారు పెంచవలసిన కిరాయిలు పెంచకుండా ఆ యొక్క అసోసియేషన్లు ప్రధానంగా కొందరు ముఖ్య పదవులలో ఉండి మీరు ఏం చేస్తారో చేసుకోండి అని తీరున వ్యవహరిస్తున్నారు దీనికి నిరసనగా లారీ ఓనర్ లందరూ తొమ్మిది రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు గత 30 సంవత్సరాల నుండి భూపాలపల్లిలో వెయ్యి కుటుంబాలకు పైగా ఈ బొగ్గు లారీల మీదనే ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారు ఈరోజు టైర్ రేట్ డీజిల్ ఇన్సూరెన్స్ స్పేర్ పార్ట్స్ రేట్లు విపరీతంగా పెరిగిపోయినాయి కానీ లారీ కిరాయి రేట్లు ఒప్పందం ప్రకారం పెంచడం లేదు వారి న్యాయమైన డిమాండ్లు దీనికి సంబంధించి భూపాలపల్లి జిఎం గారు మరియు స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని వీరి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు లీనియెడల వీరు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం ప్రతిరోజు పాల్గొంటుందని రవి పటేల్ లారీ ఓనర్స్ కి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా నాయకులు గందు కరుణాకర్ శ్యామల చంద్రశేఖర్ మడే సంతోష్ పాల్గొన్నారు.




# కబ్జాకు గురైన డిగ్రీ కళాశాల స్థలాన్ని కాపాడాలి

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొందరు దుండగులు కబ్జాకు పాల్పడ్డట్లు ఆ కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బిఆర్ఎస్వి డివిజన్ నాయకులు సదిరం వినయ్,పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, ఎంఎస్ఎఫ్ నాయకులు అఖిల్,పిడిఎస్యు నాయకుడు మహేందర్ లు కోరారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కబ్జాకు గురైన కలశాల స్థలం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ లోని వివిధ మండలాల గ్రామాల నుండి డిగ్రీ విద్యా అభ్యసించేందుకు విద్యార్థులు నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ పొంది చదువుతున్నారన్నారు. ఈ తరుణంలో ఎంతో మంది విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసి ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత ప్రభుత్వ డిగ్రీ కళాశాలది అని పేర్కొన్నారు.పట్టణంలోని 18 ఎకరాల విస్తీర్ణం గల డిగ్రీ కళాశాల స్థలాన్ని గత కొద్ది రోజుల కింద సంక్రాంతి సెలవుల్లో గుర్తుతెలియని వ్యక్తులు కళాశాల స్థలాన్ని జెసిబి సహాయంతో చదును చేసుకొని కబ్జా చేసే ప్రయత్నం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్,నర్సంపేట ఆర్డిఓ వెంటనే స్పందించి, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈస్థలాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులకు కేటాయించాల్సిందిగా అధికారులను కోరామని లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రశాంత్ ,వినయ్ రంజిత్,ప్రమోద్ ,రమ్య ,శ్రీలేఖ, ప్రసాద్,ఉషాకిరణ్ ,రఘు, చిరంజీవి,రవీందర్,కృష్ణ, డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

## జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి శివారు జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.
జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాబితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఐలోని మల్లన్నను దర్శించుకున్న బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి



**నేటిధాత్రి ఐనవోలు/ హన్మకొండ :**
హన్మకొండ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దేవుని జాతర ఉత్సవాలకు కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయ రంగు పులుముతుంది అనీ, బి.ఆర్.ఎస్ నేతలు మాజీ ప్రజా ప్రతినిధులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంలో ఆలయ అధికారులు పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ ఆలయ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మాజీ కో ఆప్షన్ గుంషా వాలి ,నాయకులు లక్ష్మణ్ గౌడ్, సురేష్, కుమార్, అశోక్, రఘువంశీ గౌడ్, వెంకటరమణ, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న ప్రతి ఒక్కరూ డప్పుతో తరలిరావాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
వేయి గొంతులు లక్ష దప్పుల మహాసభ ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది. ఈ సన్నాహక సమావేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరై హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి కాలినడక నడుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కాంటాక్ట్ అసోసియేషన్ భవన్లో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో వేల గొంతులు లక్ష దప్పుల మహాసభను హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది మాదిగల గుండెచప్పుడు అనే సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం కళాకారుల చే పాటలతో మాదిగల ఆకాంక్షల్ని మరొకసారి సమాజంలో పెట్టబోతున్నారు అందుకనే ఆ కార్యక్రమానికి పెట్టిన పేరు వేల గొంతులు లక్ష దప్పులు ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమాన్ని ప్రతి గ్రామం నుంచి ప్రతి ఇంటి నుంచి దప్పుతో కదిలి రండి మన గ్రామాల్లో దయచేసి ప్రతి ఇంటికి రేపు లక్ష దప్పులతో కనుక హైదరాబాదులో మనం మన ఆవేదన మన ఆకాంక్షం ప్రపంచానికి వినబడని చేయగలిగితే లక్ష దప్పులతో మన ప్రదర్శన విజయవంతం అవుతాయి మన బిడ్డలకు భవిష్యత్తును నిర్వహించే సభ ఇది అని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జాజుల బిక్షపతి శ్రీనివాస్ బాబు రేణిగుంట్ల సంపత్ దొడ్డ శంకర్ ధర్మన్న నేరెళ్ల ఓదెలు బొజ్జపల్లి శంకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News | 19-01-2025 | నేటిధాత్రి



- విచ్చలవిడిగా భూ ఆక్రమణలు
- మాజీ సర్పంచి బోయిని సమ్మయ్య లీలలు
- కలెక్టర్ ఆర్డీవోకు ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేసిన బాధితులు

# రౌడీ షీటర్ అక్రమాలు

జమ్మికుంట :నేటిధాత్రి

కోరపెల్లి వెంకటేశ్వర పల్లి గ్రామాలలోని పేద ప్రజల భూమిని అన్యాయంగా అక్రమంగా దొంగ సాదాభయానమాలతో ధరణి వచ్చిన క్రమంలో అక్రమంగా 13 బి సృష్టించి దాదాపు 20 నుండి 30 ఎకరాల భూమిని కోరపల్లి మాజీ సర్పంచ్ రౌడీ షీటర్ అయిన బోయిన సమ్మయ్య అనే వ్యక్తి పట్టా చేయించుకున్నాడని ఈరోజు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేస్తూ ఆర్డిఓ కలెక్టర్ గార్లకు దీని ప్రతులు పంపించినారని తెలపడం జరిగింది.

విషయానికి వస్తే బోయిని సమ్మయ్య 2006వ సంవత్సరంలో సర్పంచ్ గా గెలవడం జరిగింది గతంలో మా గ్రామస్తులైన పింగిలి గోపాల్ రెడ్డి అతని కొడుకులైనటువంటి పింగళి జయపాల్ రెడ్డి జితేందర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి గార్లకు ఉన్నటువంటి భూములను నక్సలైట్లు దున్ననియ్యకుండా జెండాలు పాతి పేద ప్రజలకు దళిత ప్రజలకు దున్నుకోవాలని ఆదేశించినారు నక్సలైట్లు బెదిరించడం వల్ల వాళ్లు గ్రామం విడిచి పట్టణాలకు వెళ్లిపోవడం జరిగింది. కాస్తూ చేసుకున్నటువంటి వ్యక్తులు కొంతమంది డబ్బు చెల్లించుకుంటూ కొనుగోలు చేసినారు కానీ పూర్తిస్థాయిలో డబ్బు చెల్లించనందున వీళ్ళ పేరు మీద పట్టా చేయించలేదు వారు వచ్చి కొలసి ఇవ్వలేదు కానీ ఈ ఏదైతే రైతులు కొంత కొంత డబ్బులు కట్టిన వాళ్ళు ఉన్నారో వాళ్ళు ఈరోజు వరకు మోకాపైనే ఉన్నారు మోకాపైనే దున్నుకుంటున్నారు కొంతమంది తెలివైన వారు పూర్తి పైసలు కట్టి వాళ్ళు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు కొంత మంది దొరల మీద నమ్మకంతో రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా ఉన్నారు ఇదే ఆదనుగా గమనించి ఇలాంటి సందర్భాలు ఆయన సర్పంచిగా ఉన్నప్పుడు ఆయన దృష్టికి రావడం వల్ల అవినీతి ఆలోచనతో 2006 నుండి పహానిలలో ఆ దొరల పేర్లు తొలగించి ఇతనికి సంబంధించిన పేర్లు ఎక్కియడం మోకాపై లేకున్నా సర్పంచ్ గా ఉన్నాడు కాబట్టి అతని పలుకుబడు తోని కొంత కొంత పహాని మార్పు లు చేసుకోవడం రావడం జరిగింది కానీ ఈరోజు వరకు ఆర్.టి.ఐ చట్టం ద్వారా దీనికి సంబంధించిన ఫైల్ అడగగా ఆర్ ఓ ఆర్ గాని ఎలాంటి ఫైలు లేవు అని ఎమ్మార్వో కార్యాలయం వారు తెలిపినారు కానీ మోకా పైన కూడా లేదు తర్వాత దొరలకు సంబంధించిన భూములు గతంలో సీలింగ్ లో పోతావని ఉద్దేశంతో వారి దగ్గర అటువంటి పనిచేసే వ్యక్తుల పేర్లు వాళ్ళ దగ్గర ఉన్నటువంటి చుట్టాల పేర్లు అప్పటి పట్వారి కాలంలో వారి పేర్లు పట్ట కాలంలో రాయించుకోవడం జరిగింది కానీ వాళ్ల దగ్గర ఉన్న వారు నీతి తప్పకుండా దొరలదే అని వాళ్ళ పేరు మీద చేయించుకోవడం గాని వాళ్ళ దున్నుకోవడం గాని చేయలే. అట్లాంటిది గ్రహించి ఇతను వాళ్లకు పైసలు ఆశ చూపి నీ పేరు మీద భూమి ఉంది మాకు పట్టా చేయి నేను దొరల దగ్గర కొనుగోలు చేసినాను వాళ్లను మభ్య చెప్పి వాళ్ళకు కొంత డబ్బు ఇచ్చి వాళ్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది కానీ అది దొరల భూమి గనుక దున్నుకునే వారు దొరలకు పైసలు కట్టి దొరలతోనే కాగితం రాయించుకొని దున్నుతున్నారు కానీ భూమి పట్టా మాత్రం చేసుకోలేదు అది గ్రహించిన ఇతను దురుద్దేశంతో తండ్రి పేరు మీద తల్లి పేరు భార్య పేరు మీద పట్టా చేయించుకోవడం జరిగింది ఇట్లా దాదాపు 30 ఎకరాలు చేయించుకోవడం జరిగింది గతంలో దొరలు ఇల్లు అడుగు జాగల కింద అమ్మడం జరిగింది కానీ పహానిలో ఇల్లు అడుగుజాగ వాళ్ళు పహానిలో మార్చుకోలేదు పహానిలో అట్టి భూమి ఖాళీగానే వ్యవసాయ భూమి క్రింద ఉన్నది. దాన్ని కూడా పట్టా చేసుకొని ఖాళీగా ఉన్న స్థలం ను కబ్జా చేసినాడు ఆక్రమించుకొని రెండు రెండు గుంటలు ఇళ్ల స్థలాలకు అమ్మి దాదాపు కోటి రూపాయల వరకు ఆర్జించినాడు ఇకపోతే ఇతను దళితుడు కావడం వల్ల దాదాపు లావణ్ పట్టా భూమిని 5 ఎకరాల వరకు సాగు చేస్తున్నాడు ఇలాంటి ఇన్ని అక్రమాలపై ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఎన్నో ధర్నాలు చేసినారు గ్రామస్తులు ఇంతకుముందు గతంలో ఉన్నటువంటి సీపీకి ఇప్పుడు ఉన్నటువంటి పోలీస్ కమిషనర్ గారికి ప్రతి పోలీస్ కమిషనర్ మారినప్పుడల్లా ప్రతి ఎమ్మార్వో మారినప్పుడల్లా ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు కానీ ఇప్పటివరకు న్యాయం జరగాలెదు కొన్ని భూములు ధరణి వచ్చే ముందు తెలివిగా సాదాభయాణామాలు కిషన్ రావు అనేటటువంటి వ్యక్తితోని అన్ని సాదా భయానామాలు ఇతని తోనే రాయించుకుని ధరణి అయిపోయినంక కూడా నారాయణ ఎమ్మార్వోను బెదిరిచ్చా లంచాలు ఇచ్చా అతని దగ్గరకు పోయి ఈ 13 బి ఫామ్ మీద సంతకాలు పెట్టిచ్చి హై కోర్టుకు పోయి నాకు 13బి ఫామ్ ఉంది నాకు పాస్ బుక్కుఇస్తలేరని చెప్పి హైకోర్టు నుండి నుండి ఆర్డర్ తీస్కోచ్చి ఎమ్మార్వో రాజేశ్వరి మేడం ఆర్ఐ తిరుపతి ఉన్నప్పుడు కొన్ని ఎకరాలు అతని పేరు మీద పట్టా చేయించుకోవడం జరిగింది 30 నుండి 40 ఎకరాల భూమి ఏ ఒక్క భూమి కూడా ఈయన కోనలేదు కొన్నట్టు పురోక్తు లేదు దొరల దగ్గర గాని అక్కడ గ్రామస్తులు దగ్గరగా అని ఎవరి దగ్గర కూడా కొన్నట్టు భూమి ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లేవు కానీ పేపర్ పకడ్బందీగా పుట్టించడం తెచ్చుకోవడం నాది భూమి అనడం బెదిరించడం ఇలాంటి చేస్తున్నాడు కనుక అధికారులు అందరు గ్రహించి మోకాయిపై వచ్చి విచారణ జరిపి ఎవరి భూములు వారికి ఇప్పించాలని గ్రామస్తులు బాధితులు కోరుచున్నారు

# ఏడిప సార్..... జర...
# నల్లబెల్లి పై దృష్టి పెట్టండి..!

- 40 క్వింటాళ్ల వేరుశనగ దారి మళ్లింపు విషయంపై స్పష్టత ఏది.?
- మండలంలో రైతులకు అందని ద్రాక్షల... ఆగ్రోస్ రైతు సెంటర్లు
- అనుమతి లేని మందుల విక్రయాల జోరు
- వారానికి ఒక్కసారైనా ఎరువుల దుకాణాలపై తనిఖీ చేయని వ్యవసాయ అధికారుల పనితీరు
- బదిలీపై వెళ్లిన ఏవో.. రైతు ఆగ్రోస్ యజమాని కుమ్మక్కు..




నల్లబెల్లి, నేటిధాత్రి:

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందించిన వేరుశనగ బస్తాలను వ్యవసాయ అధికారులతో కుమ్మక్కై ఆగ్రోస్ సెంటర్ చెందిన వ్యక్తి అవినీతికి పాల్పడిన ఘటన నల్లబెల్లి మండలంలో చోటుచేసుకుంది వివరాలకు వెళితే మండలంలోని శనిగరం శివారుకు చెందిన ఆగ్రోస్ లో సబ్సిడీ వేరుశనగ రాగా రైతులకు పంపిణీ చేయకుండా మండల వ్యవసాయ అధికారి తో కుమ్మక్కై సబ్సిడీ వేరు శనగను బ్లాక్ మార్కెట్లోకి అమ్ముకొని లక్షలు దన్నుకున్నాడు ప్రభుత్వం రైతన్నల కోసం సబ్సిడీ విత్తనాల పై ప్రత్యేక దృష్టి పెట్టి సరఫరా చేసిన విత్తనాలు విచ్చలవిడిగా వ్యవసాయ అధికారులు ఆగ్రోస్ ప్రతినిధులతో ఒక్కటై రైతులకు అందవలసిన విత్తనాలను పక్కదారి పట్టించే విధంగా వ్యవహరించిన తీరు మండల ప్రజలకు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. రైతుల పక్షాన ఉండవలసిన ఆగ్రో సెంటర్స్, రైతుకు అందాల్సిన సబ్సిడీ 40 క్వింటాళ్ల పల్లి కాయను పక్కదారి పట్టించి అమ్ముకున్నారని పలు రైతులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇంత జరిగినా వ్యవసాయ శాఖ అధికారులు సదరు ఆగ్రోస్ పై ఎలాంటి చర్యలు తీసుకుపోవడంతో మతలబు ఏమిటాని చర్చకు దారి తీస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారాలు సబ్సిడీ వేరుశనగ పై జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రముఖ కంపెనీ బ్రాండ్లతో మోసం చేస్తున్న ఫర్టిలైజర్ డీలర్స్.

రైతులు నానా తిప్పలా పడి పంట వేసి నోటిలోకి నాలుగు వేలు పోతాయి అనుకుంటే వాతావరణం అనుకూలించగా పంట చేతికిచ్చే సమయంలో మిరప పంట రైతుకు ఎర్ర నల్లి దాడి చేయడంతో రైతులకు పెట్టిన పెట్టుబడి రాక లబోదిబోమంటున్నారు. ఇదిలా ఉంటే రైతుల అవసరాలను ఆసరా చేసుకున్న పురుగుమందుల షాపుల యజమానులు ఇష్ట రాజ్యంగా రైతులకు నకిలీ మందులను అంటగడుతూ కోట్లకు పడగెత్తారు. కొంతమంది డీలర్లు రైతులు కావాల్సిన పురుగుమందుల బ్రాండ్స్ ను ఆసరా చేసుకుని ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ పురుగు మందులను దిగుమతి చేసి అదే పేరుతో రైతులకు అమ్మడంతో ఎలాంటి పంటపై ప్రభావం చూపకపోవడంతో రైతులు అవక్కయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ అధికారులు ఉండాలని ఆదేశించినప్పటికీ వారి ఉద్యోగరీత్యా రైతులకు అందించవలసిన సమాచారం ఇవ్వకుండా కార్యాలకే పరిమితం అవుతున్నారని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు మండలంలో జరుగుతున్న నకిలీ మందుల బాగోతాన్ని బయటపెట్టి ఆదుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.

## తెలుగు జాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయికి చాటి చెప్పిన
# మహానేత ఎన్టీఆర్

- ఎన్.టి.ఆర్ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలి
- టి. టిడిపి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు పుట్ట రజినీకాంత్




నేటిధాత్రి ధర్మసాగర్ /హన్మకొండ :

తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం స్టేషన్ ఘపూర్ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట రజినీకాంత్ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు.

ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనంఅని తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందీ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని అన్నారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచి. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించి. కోట్లాది మంది హృదయాల్లో కొలువైన మహానేతక ఎన్టీఆర్కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న మిర్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు ప్రసాద్ బాబు,ఎం.ధర్మారెడ్డి, పిట్టల శ్రీనివాస్, మేకల రమేష్,ఎల్లయ్య గౌడ్, కొట్టే దామోదర్, అరురీ రాజు సిద్ధి రాము లు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ముఖ్యమంత్రి ని కలిసిన
# కొడిమ్యాల వాసి బైరి రవి



కొడిమ్యాల,నేటిధాత్రి:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రానికి చెందిన బైరి రవి సింగపూర్ లో ఉంటూ, తెలంగాణ సాంప్రదాయాలను, సంస్కృతులను, సింగపూర్ లో ఉన్నటువంటి తెలుగువారితో, పండగలను, చేసుకుంటూ, తెలంగాణ గొప్పతనాన్ని తెలిసేలా తన వంతు కృషి చేయడం జరుగుతుంది.సింగపూర్ కి మూడు రోజుల పర్యటనకు వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఐటీ శాఖ మంత్రులు దుద్దుల్ల శ్రీధర్ బాబుని.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం తెలుగు సమాజం వారు కలవడం, మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగు సమాజం ఉపాధ్యకర్ శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, మల్లిక్, అనిల్, రవి,సుప్రియ లావణ్య స్వరూప,నందు,రాపోల్, పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పులు
# విజయవంతం చేయాలి




- ఐనవోలులో కథం తొక్కిన ఎం.ఆర్.పి.ఎస్ శ్రేణులు
- రాబోయే రోజుల్లో వర్గీకరణ వ్యతిరేక శక్తులను ఓడిస్తాం
- వర్ధన్నపేటలో మరోసారి మాదిగ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

నేటిధాత్రి ఐనవోలు /హన్మకొండ:

హన్మకొండలో జనవరి 20 న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహక భారీ ప్రదర్శనకు ప్రతీ మాదిగ జాతి బిడ్డ మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ బొక్కల నారాయణ మాదిగ ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి లు పిలుపునిచ్చారు జనవరి 20 వ తేదీన హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల నారాయణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం అయినవోలు మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు చింత అశోక్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన తెలంగాణ తల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గద్దల సుకుమార్ మాదిగ , బొక్కల నారాయణ మాదిగలు మాట్లాడుతూ " ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ,కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు.అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థపరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులె వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు.కానీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ , పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని ,వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలిపోవద్దని అన్నారు. విమలక్క,తెలంగాణ విఠల్ ,ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్లగొండ గద్దర్, మొదలగు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు.వారి నిబద్ధత చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దాన్ని జయప్రదం చేయడం కోసమే ఈ నెల 20 న హనుమకొండలో వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని , ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేటలో రాబోయే ఎన్నికల్లో వర్గీకరణ వ్యతిరేక శక్తులను ఓడించి మాదిగ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పరిగెల ఏలియా మాదిగ ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు ఇస్రం బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బరిగల ఆరోగ్యం మాదిగ ఉడుత గూడెం గ్రామ సర్పంచ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరుపట్ల దేవదాస్ మాదిగ ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు బర్ల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ కక్కిరాలపల్లి గ్రామ అధ్యక్షులు ఆరూరి అశోక్ మాదిగ అరుణ్ కుమార్ జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కన్జర్ల స్వామి మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు బరిగల చింత విద్యపాక పోచయ్య మాదిగ బరిగల కుమార్ మాదిగ బరిగల చింటూ మాదిగ ఇల్లందల రాజేష్ మాదిగ మలుగూరు రాకేష్ మాదిగ

మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువతేజం పురస్కారానికి ఎంపికైన ఐనవోలు యువకుడు

- విజయవాడలో అవార్డు అందుకోనున్న బరిగెల సందీప్



నేటిధాత్రి ఐనవోలు/హన్మకొండ :

అంతర్జాతీయ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అందించే ప్రతిష్టాత్మక యువతేజం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఐనవోలు మండల కేంద్రానికి చెందిన యువకుడు బరిగెల సందీప్ ఎంపికయ్యారు. ఆ సంస్థ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నుండి ఆహ్వానం అందినట్లు సందీప్ తెలిపారు., సందీప్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయి, ఇతర పేరొందిన సాహితీ సంస్థల నుండి అనేక పురస్కారాలు అందుకున్నాడు,ఈ నెల 21 న విజయవాడ లోని శ్రీ కౌత పూర్ణనంద విలాస్ కళావేదిక లో జరిగే కార్యక్రమంలో సందీప్ కు ఈ అవార్డు అందచేయనునట్లు పేర్కొన్నారు. జాతీయ అవార్డు కు ఎంపిక చేసినందుకు గాను సందీప్ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సందీప్ కు అభినందనలు తెలిపారు.

# ఆస్తులు డబ్బులు శాశ్వతం కాదు

## ఓం శాంతి బ్రహ్మకుమారిస్ ఫౌండర్ బ్రహ్మా బాబా 56వ వర్ధంతి



వనపర్తి,నేటిధాత్రి:

వనపర్తి పట్టణంలో బ్రహ్మకుమారిస్ ఓం శాంతి మౌంట్ బాబ 56వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ముఖ్య అతిథిగాపాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుడు బౌద్ధమతంలో చెప్పిన విధంగా మనిషికి పునర్జన్మ ఉండదని ఆస్తులు డబ్బులు శాశ్వతం కాదని అన్నారు. బ్రహ్మకుమారిస్ చెప్పినట్లు నరకం పాపం ఉండదని మన ఆత్మ పరలోకాలకు వెళ్ళిపోతుం దని చిన్నారెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ శోభ అక్కయ్య నాగమణి అక్కయ్య ఆత్మలు ప్రహ్లాద్ పెబ్బేరు కొత్తకోట కొల్లాపూర్ బ్రహ్మకుమారిసలు ఆత్మలు పాల్గొన్నారు

# కబ్జా చేసిన ఎంతటివారినైనా వదిలిపెట్టాం

## మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



నర్సంపేట,నేటిధాత్రి:

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన భూమిని కబ్జా చేసిన ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన స్థలాన్ని సంక్రాంతి పండుగ సెలవురోజులు కావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ కబ్జాదారులు ప్రభుత్వా డిగ్రీ కళాశాల మీద కన్నుబడిందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలపడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కబ్జాకు గురైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కలశాల ప్రిన్సిపల్ ,అధికారులతో కలిసి నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పరిశీలించారు. భూ కబ్జా చేసిన వారిని ఎంతటి వారినైనా వదిలిపెట్టమని తెలియజేశారు. కొందరు గుర్తుతెలియని దుండగులు కళాశాల స్థలాన్ని కబ్జా చేసేందుకు చదును చేశారన్నారు. ఇప్పటికే రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం అందించామని త్వరలో గతంలో ఉన్న దస్తవేజు కొలతల ప్రకారంగా సర్వే చేయించి హద్దులు వేయిస్తామని మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ ,సత్యనారాయణ, సోమయ్య ,కమలాకర్, రాంబాబు, రైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డిని సన్మానించిన బీజేపీ నాయకులు



పరకాల నేటిధాత్రి

వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిపట్టణానికి వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లను పరకాల పట్టణ అధ్యక్షులు గాజులు నిరంజన్ ఆధ్వర్యంలో పట్టణ శాఖ తరపున సర్వోత్తమ్ రెడ్డి శాలువాతో సత్కరించి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం పట్టణంలో ఓటర్లను తనకు ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు.ఈకార్యక్రమంలో బిజెపి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్,బిజెపి నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్,సంఘ పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి,మరాఠీ నర్సింగ్, ముత్యాల దేవేందర్,ఆకుల శ్రీధర్,మేకల ప్రవీణ్,గాజులరంజిత్ సంగ నరేష్,సంగీత,కోడెల లింగమూర్తి,కానుగుల గోపీనాథ్ బిజెపి పరకాల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999